

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

శుక్రవారం | 17 నవంబర్ 2023 | www.navatelangana.com

3 గంటలు ఇస్తే.. పొలం పారుద్దా

- ధరణి పోతే భూములాగమైతయి
- కాంగ్రెసోళ్లు అబద్ధాల మోసగాళ్లు
- ఓటు వజ్రాయుధం
- పార్టీల చరిత్ర చూసి ఓటేయండి
- నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'కేసీఆర్‌కేం పనిలేదు. 24 గంటల కరెంటిస్తుండు వేస్ట్ అంటున్న కాంగ్రెసోళ్ల చెప్పినట్లు 3 గంటల కరెంటిస్తే పొలం పారుద్దా..? 10 హెచ్‌పీ మోటార్లు యాడదేవాలి. ధరణీ తీసేస్తే భూములాగమైతయి. భూమిపై హక్కు పోతది. వీఆర్‌ఎలు, రెవెన్యూ వాళ్లు భూమెంతుంది..? ఎంతిస్తరు..? అనే కథ వస్తది. కాంగ్రెసోళ్లు అబద్దాలు చెప్పే మోసగాళ్ల. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం. పార్టీల చరిత్ర ఏంటో అభ్యర్థుల గుణమేంటో ఆలోచించి ఓటేయండి. యాడైయేండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణెట్లుండే. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ యెట్లుందనేది పరిశీలించండి' అని సీఎం కేసీఆర్ అన్నారు. గురువారం మెదక్ జిల్లా నర్సాపూర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి గెలుపు కోరుతూ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. ఓట్లు రాగానే ఆగమాగంకావద్దన్నారు. అభ్యర్థుల వెనకాల ఉన్న పార్టీలు, ఆ పార్టీల చరిత్ర ఏంటో ఆ పార్టీలకు అవకాశం ఇస్తే ఏం చేశాయో అనేది ఆలోచించి ఓట్లేయాలని కోరారు. బీఆర్‌ఎస్ పుట్టిందే తెలంగాణ కోసమన్నారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టి 50 ఏళ్లు గోసపెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. తొలి, మలి దశ ఉద్యమాల్ని ఆగం చేసి అనేక బలిదానాలకు కారణమైందన్నారు. దేశంలో 33 పార్టీలను ఏకం చేసి లొల్లిచేస్తే తెలంగాణ వచ్చిందన్నారు. 50 ఏళ్లు కాంగ్రెస్ పాలించినప్పుడు కరెంట్ రాలేదని, తాగు, సాగునీరు రాలే సంక్షేమం లేదన్నారు. బీఆర్‌ఎస్ వచ్చాక సంక్షేమ పథకాలు తెచ్చామన్నారు. వందల్లో ఉన్న ఫించన్‌ను వేలకు చేసిందే బీఆర్‌ఎస్ అన్నారు. దేశంలో ఇంకా వందల్లోనే ఫించన్ ఇస్తున్నారన్నారు. సర్కార్ రైతులకు పైసలిస్తదని కలలో కూడా ఎవరు అనుకోలేదన్నారు. తెలంగాణలోనే రైతు బంధు ఇస్తున్నమని, పండిన ధాన్యాన్ని కొంటున్నమన్నారు. రైతు బాగుండాలని వ్యవసాన్ని స్థిరీకరించామన్నారు. 24 గంటల ఉచిత కరెంట్, రైతు బంధు, రైతు బీమా ఇస్తుంటే ఒకడేమో మూడు గంటల కరెంట్ చాలంటడు... ఇంకోకరేమో ప్రజలు కట్టే పన్నుల డబ్బుల్ని రైతు బంధు పేర దుబార చేస్తున్నరని కాంగ్రెసోళ్లు అంటున్నారన్నారు. 24 గంటల కరెంట్, రైతు బంధు ఉండాల్నా మిగతా 2లో..

బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీలను తరిమికొట్టాలి

- సీపీఎం జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-మద్దూరు

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు తరిమికొట్టాలని సీపీఎం జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి కోరారు. సిద్ధిపేట జిల్లా మద్దూరు మండలంలోని నర్సాయపల్లి, గాగిలాపూర్, మద్దూరు గ్రామాలలో ఆ పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం అభ్యర్థి కనకారెడ్డి మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే సీపీఎం అభ్యర్థి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల ప్రభుత్వ పాలనలలో ప్రజా సమస్యలు పెరిగాయి తప్ప పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ వేయకుండా నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తోందన్నారు. రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా రైతు ఆత్మహత్యలకు ప్రభుత్వం కారణమైందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ధనార్జనే ధ్యేయంగా పని చేస్తూ రైతులు, నిరుద్యోగులు, పేదల సమస్యలను పట్టించుకోవడం లేదని తెలిపారు. మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. బీజేపీ నాయకులకు ఓటు వేసి గెలిపిస్తే మతకల్లోలాలను సష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తారని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల పక్షాన నిలిచేది కేవలం సీపీఎం మాత్రమే అన్నారు. నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రజల పక్షాన నిలబడి ఎర్రజెండా నాయకత్వాన దొరలకు ఎదురు నిలిచింది కేవలం ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీకి ఓటు వేసి మోసపోవద్దని, ప్రజల పక్షాన నిలబడే సీపీఎం అభ్యర్థి సుత్తే కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించి చట్టసభలకు పంపించాలని ఓటర్లను కోరారు. సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి కళావతి, రాళ్ల బండి శశిధర్,దాసరి ప్రశాంత్,జనగామ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి,సుంచు విజేందర్, చొప్పరి రవికుమార్,కొంగరి వెంకట్ మావో,గొర్రె శ్రీనివాస్, ఇప్పకాయల శోభ,గ్రామ కార్యదర్శి బేజాడి మల్లారెడ్డి పాల్గొన్నారు.



అభ్యర్థులు ఎన్నికలకు సహకరించాలి

- జిల్లా సాధారణ పరిశీలకుడు పృథ్విరాజ్

నవతెలంగాణ - మెదక్

జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో జరిగే ఎన్నికలకు రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సహకరించాలని జిల్లా సాధారణ పరిశీలకుడు పృథ్విరాజ్ పేర్కొన్నారు. సాధారణ ఎన్నికలు- 2023, ఎన్నికల నియమావళిలో బాగంగా గురువారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర ఎన్నిక సంఘం నియమించిన జిల్లా సాధారణ పరిశీలకులు పృథ్వీరాజ్ బీపీ, వ్యయ పరిశీలకులు సంజయ్ కుమార్, జిల్లా పోలీస్ పరిశీలకులు డిఐజి సంతోష్ కుమార్ తుకారాంలతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు. ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలన్నారు. ఈ ఎన్నికలలో కేంద్ర ఎన్నికల సంఘం కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ టీంలను ఏర్పాటు చేసిందని, తద్వారా ఎంసిఎంసి సెంటర్లో టీవీలు ఏర్పాటుచేసి మోనిటరింగ్ చేస్తుందని తెలిపారు. జిల్లా వ్యయ పరిశీలకుడు సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ మిగతా 2లో..



యువ ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొనాలి

- కలెక్టరేట్‌లో సెల్ఫీ పాయింట్
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు రాజర్షిషా

నవతెలంగాణ - మెదక్

యువ ఓటర్లు నూతన ఉత్సాహంతో ఓటింగ్‌లో పాల్గొనాలని ఎన్నికల సాధారణ పరిశీలకుడు పృథ్విరాజ్, వ్యయ పరిశీలకుడు సంజయ్ కుమార్, పోలీస్ పరిశీలకుడు సంతోష్ కుమార్ తుకారాం, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయం 100 శాతం పోలింగ్ లక్ష్యంగా యువ ఓటర్లను ఆకర్షించడానికి సెల్ఫీ పాయింట్లను ఆవిష్కరించారు. అనంతరం యువ ఓటర్లు, మహిళలు, ఉద్యోగులచే ఓటరు ప్రతిజ్ఞా చేయించారు. ఎన్నికలకు సంబంధించిన ఓటర్ నమోదు, ఎథిక్ ఓటింగ్, సి -విజిల్, టోల్ ఫ్రీ నెం1950 వంటి వాటి పై రంగోలి పోటీలు నిర్వహణ ఏర్పాటు చేశారు. పోటీలో వివిధ శాఖలకు చెందిన 50 టీమ్ లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధారణ ఎన్నికలలో భాగంగా స్వీప్ ఆధ్వర్యంలో జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో మిగతా 2లో..



3 గంటలిస్తే.. పొలం పారుద్దా.!

(మొదటి పేజీ తరువాయి)

వద్దంటున్న కాంగ్రెస్‌కు బుద్ది చెప్పాలని కోరారు. రాహుల్ గాంధీ ధరణిని తీసి బంగాళఖాతంలో వేస్తామని అంటున్నడంటే భూమిపై హక్కును తీసేయడమేనా అన్నారు. ధరణి పోతే వీఆర్‌ఎలు, రెవెన్యూ వాళ్లు నీకు భూమెంతుంది..? మాకెంతిస్తవ్ అనే కథ మళ్లీ మొదలైతదన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి... కాంగ్రెస్ చెబుతున్న అబద్దాల గురించి ప్రజల్లో చర్చ పెట్టాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా హల్దీనది జలాలతో కళకళలాడుతుందన్నారు. నర్సాపూర్‌లో సునీతాలక్ష్మారెడ్డిని గెలిపించడం ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సముచితమైన గౌరవ స్థానంలో ఉండాడన్నారు. నర్సాపూర్‌లో కొంత మండలాలు, డివిజన్లు ఏర్పాటు, ఇతర అభివృద్ధి చేసుకునే పనులన్నీ తప్పక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ రఘోతంరెడ్డి పాల్గొన్నారు.

సీఎం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్ సభలో పలువురు కాంగ్రెస్, బీజేపీ ముఖ్య నాయకులు సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. నర్సాపూర్ టికెట్ ఆశించిన టీపీసీసీ నాయకులు గాలి అనిల్‌కుమార్, మెదక్ టికెట్ ఆశించిన టీపీసీసీ నాయకులు మేడం బాలకృష్ణతో పాటు పలువురు నాయకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదే విధంగా సంగారెడ్డి బీజేపీ టికెట్ ఆశించిన ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, పటాన్‌చెరు టికెట్ ఆశించిన రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ గౌడ్‌లు ఇతర నాయకులు బీజేపీకి రాజీనామా చేసి సీఎం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

పోలీస్‌స్టేషన్‌లో ఉద్రిక్తత

- చట్‌పూజకు అనుమతుల నిరాకరించారంటూ బీజేపీ అభ్యర్థి నందీశ్వర గౌడ్ కుటుంబ సభ్యులతో ధర్నా
- చనిపోతానంటూ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నం
- అడ్డుకున్న పోలీసులు



నవతెలంగాణ - పటాన్ చెరు

బిహార్ వాసుల పవిత్ర పండుగను పురస్కరించుకొని ఈ నెల 18న పట్టణంలోని మైత్రి క్రీడ మైదానంలో చట్ పూజ అనుమతులు నిరాకరించారంటూ బిజెపి అభ్యర్థి నందీశ్వర్ గౌడ్ కుటుంబ సభ్యులు అనుచరులతో అనుచరులతో పటాన్ చెరు పోలీస్టేషన్ లో గురువారం రాత్రి ధర్నా ఆందోళనతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. చట్ పూజ పండుగను పురస్కరించుకొని బిజెపి అభ్యర్థి నందీశ్వర్ గౌడ్ గత రెండు రోజుల క్రితం కార్యక్రమానికి అనుమతులకు దరఖాస్తు చేసుకున్నారు. అనుమతులు నిరాకరించారంటూ గురువారం రాత్రి ఒక్కసారిగా పోలీస్ స్టేషన్ ను ముట్టడించారు. ఈ సందర్భంగా అనుమతులు ఇచ్చినట్టే ఇచ్చి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రోత్బలంతో అనుమతులు నిరాకరించారంటూ తీవ్ర మనస్థాపానికి చెందిన నందీశ్వర్ గౌడ్ అతని కుమారుడు ఆశీస్సులు గౌడులు పెట్రోలు పోసుకొని ఆత్మహత్యాయత్నానికి యత్నించగా ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. జైశ్రీరామ్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నందీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సీఐ కాళ్లు పట్టుకున్న కనికరించడం లేదంటూ నిన్నటి నుంచి ఇస్తా ఇస్తా అంటూ ఇవ్వకపోవడంపై ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. సీఐ లాలూ నాయక్ ఎస్పీతో ఫోన్లో మాట్లాడించినప్పటికీ శాంతించలేదు. అనుమతులు ఇస్తేనే ఇక్కడి నుంచి వెళ్తానంటూ బీస్మించుకొని బయటాయించారు. కార్యకర్తలు ఒక్కసారిగా పోలీసుస్టేషన్‌లోకి రావడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. డీఎస్పీ పురుషోత్తంరెడ్డి ఆందోళనకారులతో చర్చలు జరిపారు. ఎట్టకేలకు ఎస్పీ స్పందించి పట్టణంలోని మార్కెట్ యార్డును కేటాయిస్తామని చెప్పటంతో కొంతమేర శాంతించారు

యువ ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొనాలి

(మొదటి పేజీ తరువాయి)

100 శాతం ఓటింగ్ లక్ష్యంగా ప్రచారం చేస్తుందని తెలిపారు. నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ప్రజలు ఓటింగ్ లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన రంగోలిలో మూడింటికి ఉత్తమమైనదిగా ఎంపిక చేశారు. మెదక్ నగర పంచాయతీ మొదటి బహుమతి, రెండువ, మూడవ బహుమతులు డిసిపియు, మెదక్ చైల్డ్ లైన్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎన్నిక అధికారి, అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, డీఆర్వో పద్మ శ్రీ, జిల్లా సంక్షేమ అధికారి బ్రాహ్మజి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి విజయలక్ష్మి, డీసీపి కరుణ, ఏవో యునస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అభ్యర్థులు ఎన్నికలకు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేసే అభ్యర్థి కొత్త బ్యాంక్ అకౌంట్ తీసుకోవాలని, రూ.10000 కంటే ఎక్కువ బ్యాంక్ నుంచి డ్రా చేసుకోవద్దన్నారు. ఎన్నికల ప్రచార సామాగ్రి రవాణా కోసం అనుమతి పొందాలని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల విలువలు ఈసిఐ ధరల విలువల ప్రకారం వర్తిస్తాయని, ఏదైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, అభ్యర్థి ఖర్చు నమోదు చేయాలన్నారు. జిల్లా పోలీస్ పరిశీలకుడు సంతోష్ కుమార్ తుకారాం మాట్లాడుతూ.. పోలీస్ శాఖ ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేల, రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటి చేసే అభ్యర్థుకు సహకరించాలన్నారు. ఎన్నికల్లో పోలీస్ పాత్ర చాలా గొప్పదని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవకాశం కల్పించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సహకరించాలని, రాజకీయ పార్టీలకు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఏదైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు రాజర్షి షా మాట్లాడుతూ.. దాతలు చేసే సహాయ సహకారాలు, ఎన్నికల ప్రచార ఖర్చులు అభ్యర్థి ఖాతాలో జమ అవుతాయన్నారు. ఈ నెల 18న రెండవ రాండమైజేషన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మెదక్, బీవిఆర్‌ఐటి ఇంజనీరింగ్ కలశాల నర్సాపూర్ లో ఉంటుందన్నారు. ప్రతి ఓటర్ ఈసీఐ గుర్తించిన 13 గుర్తింపు పొందిన కార్డ్ లలో ఏదో ఒక కార్డ్ తీసుకొని పోలింగ్ కేంద్రానికి రావాలన్నారు. డమ్మీ బ్యాలెట్ తయారుచేసుకునే వారు వారి గుర్తులు మాత్రమే డమ్మీ బ్యాలెట్ లో ఉండాలన్నారు. డమ్మీ బ్యాలెట్ ను తెలుపు, పింక్, ఇతర పార్టీల గుర్తి%శీ%పులతో తయారు చేయరాదని తెలిపారు. పోలింగ్ ఏజెంట్ నియామకంలో జాగ్రత్తలను పాటించలన్నారు. ఏదైనా పిర్యాదులు ఉంటే సి -విజిల్,1950 లో పిర్యాదు చేయవచ్చుని, పిర్యాదులు 100 నిముషాల్లో పరిష్కారం లభిస్తుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల యొక్క పూర్తి సమాచారం కోసం కేవైసీ ఆప్ లో తెలుసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ.. ఎవరైనా ప్రచారాన్ని అడ్డుకుంటే పరస్పర ఘర్షణ, పరస్పర పిర్యాదులు ఉంటే 100 ఫోన్ చేయాలన్నారు. టీమ్ లలో పోలిసు అధికారులు ఉంటారని, ప్రచారానికి సంబంధిచిన పిర్యాదులు పరిష్కారిస్తారన్నారు. రాజకీయ పార్టీలా నాయకులకు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఏదైనా సందేహాలు ఉంటే సందేహాలు నివృత్తి కోసం పరిశీలకులను సంప్రదించాలని సూచించారు. పృథ్వీ రాజ్ బీపీ ఐఏఎస్, సాధారణ పరిశీలకులు 8969698906, సంజయ్ కుమార్ వ్యయ, పరిశీలకులు 9177080321, సంతోష్ కుమార్ తుకారాం డీఐజీ పోలీసు పరిశీలకుడు 8125390500 లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, మెదక్ ఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, ఎన్నికల నోడల్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికలో పోటీ చేసే అభ్యర్థులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ దుబ్బాకకు చేసింది ఏమీ లేదు

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ దుబ్బాక రూరల్

బీజేపీ, బీఆర్ఎస్ దుబ్బాకకు చేసింది ఏమీ లేదని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దుబ్బాక అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. గురువారం దుబ్బాక మండలం హాబ్సిపూర్, పద్మనాభుని పల్లి,హాసన్ మీరాపూర్, తిమ్మాపూర్, పెద్ద గుండవెల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లోని ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర వస్తె బంగారు తెలంగాణ చేస్తానన్న సీఎం కేసిఆర్ తాగుబోతుల తెలంగాణ చేశాడన్నారు. రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగ కల్పనలో విఫలమైందన్నారు. ఉప ఎన్నికల్లో కల్లబొల్లి హామీలు ఇచ్చి యువతను దుబ్బాక ప్రజలను మోసం చేసిన రఘునందన్‌రావు గెలిచాక నయాపైస పని చేయలేదని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకటేనని మరోసారి ఆపార్టీలకు ఓటేసి మోసపోవద్దని కోరారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే లావని భూములు స్వాహా చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రభుత్వ భూములకు పట్టాలు ఇస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మాయ మాటలు మరోసారి దుబ్బాక ప్రజలు నమ్మొద్దన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎక్కడ చూసినా చెరుకు ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని అన్నారు. సిద్దిపేట తరహా దుబ్బాక



అభివృద్ధితో పాటు రెవెన్యూ డివిజన్ చేస్తానని హామీ ఇచ్చారు. తనను గెలిపిస్తే దుబ్బాకను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ,మండల అధ్యక్షుడు కొంగర రవి, అక్బర్ పేట్ భూంపల్లి మండల మహిళా అధ్యక్షురాలు సుమలత చందు, గ్రామ శాఖ అధ్యక్షులు కండ్లకొయ్య రాజేశ్, కనకయ్య, బూత్ అధ్యక్షులు కండ్లకొయ్య కర్నాకర్, రంగనబోయిన దేవ స్వామి పాల్గొన్నారు.

కార్మికుల పక్షపాతి బీఆర్ఎస్



నవ తెలంగాణ - పటాన్‌చెరు

దేశంలో 80 శాతం కలిగిన కార్మిక లోకానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పెనుముప్పుగా మారుతున్నాయని, 60 ఏళ్ల పరిపాలించిన కాంగ్రెస్ పారిశ్రామిక రంగాన్ని కుదేలు చేసిందని, కార్మిక రంగానికి సీఎం కేసీఆర్ పెద్దన్నగా నిలుస్తూ వారి సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని పటాన్ చెరు ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే జీఎంఆర్‌ను కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసియాలోని అతి పెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలో 2 లక్షలకుపైగా కార్మికులు వివిధ పరిశ్రమంలో పనిచేస్తూ జీవిస్తున్నారని తెలిపారు. దేశానికి ఖ్యాతిని తెచ్చిన బిహెచ్ఇఎల్, బిడిఎల్, ఓడిఎఫ్ లాంటి పరిశ్రమలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వర్క్ ఆర్డర్లు ఇవ్వకుండా నిర్వీర్యం చేయడంతో పాటు వాటికి సంబంధించిన ఆస్తులను ప్రైవేటుపరం చేస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 23వ తేదీన పటాన్చెరులో సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం బిహెచ్ఎల్ ఐఎన్టీయూసీ, హెచ్ఎంఎస్, టిఎన్టియుసి నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఏకగ్రీవ మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, కనీస వేతనాల సలహామడలి మాజీ చైర్మన్ రామ్మోహన్రావు, టివి రావు, నర్రా బిక్షపతి, వరప్రసాద్ రెడ్డి, దామోదర్ రెడ్డి, బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, అంజయ్య పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు





నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

నర్సాపూర్ నియోజక వర్గం కేంద్రంలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు మనోహరాబాద్ మండలంలోని గౌతోజిగూడ, పోతారం, పర్కిబండ నుండి భారీగా బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీగా తరలివెళ్లారు. నర్సాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మాజీ మంత్రి వాకిటి సునితా లక్ష్మారెడ్డికి మద్దతుగా పోతారం గ్రామ కమిటీ అధ్యక్షులు బడికోలు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణు కుమార్‌ల ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి సునిత లక్ష్మారెడ్డి కి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతోజిగూడ సర్పంచ్ వెంకటేశ్వర్లుతో పాటు పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, నాయకులు తరలివెళ్లారు.

నవతెలంగాణ-చిలిపిచేడ్ : నర్సాపూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. బీఆర్ఎస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేస్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ దుర్గా రెడ్డి, ఉప సర్పంచ్ హనుమంతు, సొసైటీ డైరెక్టర్ గంగాధర్, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

చిలుముల సుహాసిని రెడ్డి ఇంటింటా ప్రచారం



నవ తెలంగాణ-కౌడిపల్లి

బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ 20 సంవత్సరాల వెనక్కు వెళ్లిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం కౌడిపల్లి మండల కేంద్రమైన కౌడిపల్లి లో కార్యకర్తలతో మహిళలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని విద్యా, వైద్యం రంగాలు నిర్వీర్యం చెందాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ వస్తే బాగుపడతామనుకున్న బ్రతుకులు అభివృద్ధిలో 20 ఏళ్ల వెనక్కి వెళ్ళామన్నారు. ప్రజల మద్దతు పూర్తిగా కాంగ్రెస్ పార్టీ వైపే ఉందని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమ న్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని ఓటర్లను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ చిలిపిచెడ్ మాజీ జెడ్పిటిసి చిలుముల శేష సాయి రెడ్డి, శివ్వంపేట జెడ్పిటిసి కమలా పుల్ సింగ్, మాజీ నర్సాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హంసి బాయ్, జిల్లా నాయకులు చంద్రం కృష్ణగౌడ్, భారీగా మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

మెదక్‌లో కాంగ్రెస్ జెండా

నవతెలంగాణ-నిజాంపేట



మెదక్ నియోజకవర్గం లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అందే స్వామి అన్నారు. మండలంలోని గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి జరగలేద న్నారు. ప్రతి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికి మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పట్టించుకోకుండా మండలంలోని మాదు గ్రామాలలో తప్ప, ఎక్కడ కట్టించలేకపోయా రన్నారు. మెదక్ నియోజకవర్గ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

వికలాంగుల ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరా బాద్) : గజ్వేల్ నియోజక వర్గ వికలాంగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం శుక్రవారం గజ్వేల్‌లోని ప్రజ్ఞాగార్డెన్‌లో జరుగుతుందని మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సరాఫ్‌సతీష్ చారి పేర్కొన్నారు. వికలాంగుల ఆత్మీయ సమ్మేళనా నికి మంత్రి హరీష్‌రావ్ హాజరవుతున్నట్టు ఆయన తెలిపారు. నాయకులు, వికలాంగులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

కాంగ్రెస్ నిర్మూలనకు రేవంత్ రెడ్డి కుట్ర

కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మ్యాడం బాలకృష్ణ

నవతెలంగాణ-మెదక్



కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో నిర్మూలించేందుకు టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ వ్యాఖ్యానించారు. గురువారం మెదక్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలు, నాయకులను సమన్వయపర్చడంలో రాష్ట్ర నాయకత్వం విఫలమైంద న్నారు. పదేళ్ల నుంచి కష్టపడిన నాయకులను కాదని మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కెట్‌ను ప్యారాషూట్ వాళ్లకు కేటాయించారన్నారు. ఉదయ్ పూర్ డిక్లరేషన్ కు విరుద్ధంగా ఒకే కుటుంబానికి చెందిన మైనంపల్లికి రెండు టిక్కెట్లు ఇవ్వడం అవమానకరంగా భావిస్తున్నట్టు తెలిపారు. మైనంపల్లికి రేవంత్ సున్నం పెడతాడని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తరువాత కాంగ్రెస్ పార్టీ వైశ్యులకు ఒక్క టిక్కెట్ కేటాయించలేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలు ఎట్లా విశ్వసిస్తారన్నారు. కాంగ్రెస్ లో సరైన గుర్తింపు లేక అధికార ప్రతినిధి పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. బీఆర్ఎస్‌లో చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ అభ్యర్థి ఆవుల రాజు రెడ్డి

నవతెలంగాణ - కౌడిపల్లి



అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మండల కేంద్రమైన కౌడిపల్లిలో లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో నర్సాపూర్ నియోజకవర్గ క్రియాశీల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆవుల రాజిరెడ్డి హాజరయ్యారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 15 రోజులు కార్యకర్తలు, నాయకులు మమేకమై సంయుక్త నిర్ణయాలతో బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీల అమలును ప్రజలకు కృష్టంగా వివరించాలని సూచించారు. టిపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, చిలప్ చెడు మాజీ జెడ్పిటిసి చిలుముల శేష సాయి రెడ్డి, జిల్లా నాయకులు సుధీర్ రెడ్డి, చంద్రం కృష్ణ గౌడ్, సంగయ్య పేట సుధీర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వినోద, నర్సాపూర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సుజాత, నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హంసి బాయ్, శివంపేట్ మాజీ జెడ్పిటిసి కమల పూల్ సింగ్, నర్సాపూర్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, ఆయా మండలాల అధ్యక్షులు మల్లేశం గౌడ్, సుదర్శన్ గౌడ్, నరేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రఘు ,యూత్ అధ్యక్షుడు దన్ సింగ్, సిపిఐ నాయకులు కాలిక్, నాయకులు, చర్ల మణిదీప్, ప్రవీణ్ రెడ్డి, ఆయా మండలాల ముఖ్య కార్యకర్తలు గ్రామ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన కేసీఆర్

దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి సతీమణి మంజులత

నవతెలంగాణ- చేగుంట



60 ఏళ్ళు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాగు నీళ్లకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఇప్పుడు కేసీఆర్ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీళ్లను ఇస్తున్నారని, దుబ్బాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి సతీమణి కొత్త మంజులత పేర్కొన్నారు. మండల పరిధిలోని చిటోజిపల్లి, రెడ్డిపల్లి, పోలంపల్లి, చేగుంట, బి కొండాపూర్ గ్రామాలలో గురువారం జెడ్పీ చైర్మన్ వేలేటి రోజా శర్మతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామంలో మహిళలు బతుకమ్మ, బోనాలు, డప్పుచప్పులతో గ్రామాలకు ఆహ్వానం పలికారు. దుబ్బాక అభ్యర్థిగా ఉన్న తన భర్త అయిన ప్రభాకర్ రెడ్డిని ప్రచారం చేస్తున్న క్రమంలో కత్తిపోటుతో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. ప్రజలందరూ ప్రభాకర్ రెడ్డి చేసిన సేవలను గుర్తించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్, నియోజకవర్గ నాయకుడు సోలిపేట సతీష్ రెడ్డి, ఎంపీపీ మాసుల శ్రీనివాస్, చేగుంట మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, ఇబ్రహీంపూర్ సొసైటీ చైర్మన్ కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ పట్లూం తనిషా, రెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ మేకల పరమేష్, ఇబ్రహీంపూర్ సొసైటీ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, మండల ఇన్చార్జి వెంకట నరసింహారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు నిర్మల సత్యం, దోశల బాల్‌రాజ్, జిల్లా సీనియర్ రంగయ్యా గారి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, పోతనపల్లి సిద్ధి రెడ్డి, టెలికాంబోర్డు మాజీ సభ్యుడు వేణుగోపాల్ శర్మ, టెలికాం బోర్డు సభ్యుడు సోమ సత్యనారాయణ, యువకులు, పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండల పరిధిలోని బండ పోతుగల్, ఫైజాబాద్ గ్రామాలలో కాంగ్రెస్ సీని యర్ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రెండు లక్షల రుణమాఫీ, 6 గ్యారంటీలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పండరి, విట్టల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శశికాంత్, శ్రీనివాస్ రెడ్డి, నాగేష్, యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వస్తాం

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని రాంపూర్, నస్కల్ నగరం నందగోకుల్ చల్మెడ గ్రామాలలో మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు ప్రచారాన్ని చేపట్టారు. గ్రామస్తులు పూలమాలలతో డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. రాంపూర్ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ జిల్లా రజిత లక్ష్మణ్ గౌడ్‌తో పాటు దాదాపు 45 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రోమిత్‌రావు మాట్లాడుతూ ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వస్తామని తెలిపారు. 10 సంవత్సరాలలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, మండల అధ్యక్షుడు దాత్రిక మారుతి, మండల ఉపాధ్యక్షుడు అందె స్వామి.నసిరుద్దీన్, మండల యూత్ అధ్యక్షులు రమావత్ వినోద్, రాంపూర్ సర్పంచ్ జిల్లా రజిత లక్ష్మణ్ గౌడ్, భూమా గౌడ పాల్గొన్నారు.

టోల్ ప్లాజా వద్ద రూ.3.70 లక్షల నగదు పట్టివేత

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



పెద్ద శంకరంపేట మండల పరిధిలోని 161 జాతీయ రహదా రిపై కోలపల్లి వద్ద ఎలాంటి ఆధారా లు లేని రూ.3.70 లక్షల నగదును పోలీసులు పట్టుకున్నారు. చెక్ పోస్ట్ వద్ద తనిఖీల్లో భాగంగా గురువారం ఎలాంటి ఆధారాలు లేకుండా కారులో తరలిస్తున్న రూ.3.70 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాందేడ్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న వాహనంలో ఈ నగదును పట్టుకున్నట్టు ఎస్ఐ విఠల్ తెలిపారు.. పట్టుకున్న నగదును సీజ్ చేసి ఉన్నతాధికారులకు నివేదించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రఘునాథ్, రాములు తదితరులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలి

నవతెలంగాణ-పాపన్నపేట



పెండింగ్ బిల్లులను వెంట నే మంజూరు చేయాలని టీపీట ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంగయ్య, వెంకట రామిరెడ్డిలు డిమాండ్ చేశారు. మండలంలోని యూసఫ్ పేట, పాపన్నపేట్, చికోడ్, కొంపల్లి, లింగాయపల్లి, నార్సింగి, కొడపాక, నాగ్సాన్ పల్లీ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీలైన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆగిపోయిన ప్రమోషన్లు బదిలీల ప్రక్రియను వెంటనే చేపట్టాలని, టిఆర్టి ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని కోరారు. జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ లోన్లు పిఆర్సి బకాయిలు మెడికల్, సరెండర్, పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ హిరాలాల్, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్ మండల అధ్యక్షుడు బాలరాజు పాల్గొన్నారు.

కేసీఆర్ సినిమా డైలాగ్స్‌ను నమ్మే స్థితిలో ప్రజలు లేరు

నవతెలంగాణ-మెదక్ :



ఇంటికో ఉద్యోగం, అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తామని, కాంగ్రెస్ వస్తే నక్సల్ రాజ్యం వస్తది అంటు చెప్పే కేసీఆర్ సినిమా డైలాగ్స్ ను నమ్మే స్థితిలో ప్రజలు లేరని కాంగ్రెస్ నేతలు సురేందర్ గౌడ్, జీవన్ రావు పేర్కొన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్‌ను రాజకీయాల్లోకి రావాలని ప్రోత్సహించిన కేసీఆర్ మెదక్ ప్రసంగంలో రోహిత్‌ను దిష్టి బొమ్మ అనడం బాధాకరమైన విషయమన్నారు.పదేళ్లలో ఏమి అభివృద్ధి జరిగిందని ఓటు వేయాలని ప్రశ్నించారు. మెదక్ ప్రజలను బానిసలుగా చేసి సిద్దిపేట నాయకులే పాలిస్తున్నందుకు ఓటెయ్యాలా అని ప్రశ్నించారు. మెదక్‌లో ప్రభుత్వ కార్యాలయాలు కనిపించడం లేదని ఎస్పికి ఫిర్యాదు చేస్తామన్నారు.

నవతెలంగాణ

గడ్డం గీస్తూ వినూత్న ప్రచారం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో గురువారం గజ్వేల్ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్ విస్తృతంగా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేయాలని ఓ హెయిర్ సెలూన్లో గడ్డం గీస్తూ వినూత్న ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబుయాదవ్, బీఆర్ఎస్ నాయకులు మహేష్ యాదవ్, రమేష్, సంతోష్, సాయికుమార్ గౌడ్, నర్సింలు, చంద్రం, రాజు, వెంకటేష్ తదితరులున్నారు.

ఓటు ఒక వజ్రాయుధం



నవతెలంగాణ-అక్కన్నపేట

ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని, ఓటు ఒక వజ్రాయుధమని సీఐ కిరణ్, ఎస్ఐ వివేక్ అన్నారు. గురువారం అక్కన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లపల్లి, కేశవాపూర్, మోత్కులపల్లి, పెద్ద తాండ, కట్కూర్, చాప గాని తాండ, గ్రామాలలో కేంద్ర బలగాలు ఎస్ఎస్‌బీ అధికారులు, సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ సీఐ కిరణ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు యొక్క ప్రాధాన్యత చాలా గొప్పదని, ఓటు హక్కును ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామన్నారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాలుపడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100, డయల్ 100 కాల్ చేయాలన్నారు. మద్యానికి, డబ్బులకు మరే ఇతర వస్తువులకు బానిసలు కావద్దన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపించడానికి అన్ని రకాల ప్రణాళికలు తయారు చేశామని, పోలింగ్ జరిగే రోజు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చుతామన్నారు.

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం



నవతెలంగాణ-మద్దూరు

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ మలపెద్ది సుమ మల్లేశంలు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని రేబర్తి, వల్లంపట్ల, గాగిల్లాపూర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందలేదని తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారన్నారు. జనగామ గడ్డపై మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. సర్పంచ్‌లు నాంపల్లి సవిత చంద్రశేఖర్, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, ఉపసర్పంచ్ డాకూరి లక్ష్మి, మాజీ ఎంపీపీ బెల్లం యాదయ్య, మాజీ సర్పంచ్ అందే భూపతి, ఓయూ నాయకులు జంగిటి కమలాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు చెవిటి మహేష్, సాయిలు, నాయకులు నల్ల బాల్ రెడ్డి, గవ్వల గణేష్, చంద్రమౌళి, వెంకటయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో ఎమ్మెల్యే సతీష్‌ను గెలిపించాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్‌కు కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించుకుందామని హుస్నాబాద్ రెండో వార్డ్ కౌన్సిలర్ బోజ్ రమాదేవి రవీందర్ అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని రెండో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ మేనిఫెస్టో వివరిస్తూ సతీష్ కుమార్‌కు ఓటు వేయలన్నారు. ఈ కార్యక్రమంలో సావుల స్వప్న, పెద్దపల్లి మంజుల, బోలు మల్ల రమ్య, పచ్చిమట్ల ప్రవళిక, ఉప్పుల రవళి, ఎర్రవెల్లి మమత, బత్తుల రక్షిత, బోల్లపెల్లి కనకవ్వ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఇతర పార్టీల నుంచి అధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్టు ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మనోహరాబాద్ మండలం కాళ్ళాకల్ గ్రామానికి చెందిన మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బొల్లెబోయిన రాజుయాదవ్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధితో పాటు పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసి ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు భారీ మెజారిటీ దిశగా ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పురం రవిముదిరాజ్, రవికుమార్, కొమ్మురాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మరు



నవతెలంగాణ-గజ్వేల్ : కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి తెలంగాణ సంక్షేమ పథకాలు అందుతున్నాయని సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కేసీఆర్‌ను మూడోసారి గజ్వేల్ నుంచి పోటీ చేయడంతో అభివృద్ధి మరింత జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, స్థానిక కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు నర్సింగారావు, మాజీ కౌన్సిలర్ స్రవంతి శ్రీనివాస్, అల్వాల శ్రీనివాస్, షరీఫ్, కొట్టాల శ్రీనివాస్, చింత శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, ఆకుల దేవేందర్, మామిడి శ్రీధర్, గాడిపల్లి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

దుర్భర జీవితం

- సమస్యలను ఎదుర్కొంటున్న కార్మికులు
- కార్మికులు, కూలీలను పట్టించుకోని అధికారులు
- కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్
- ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని వేడుకోలు

నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గంలో షాపింగ్‌మాల్, స్టోర్, పెట్రోల్ బంకులు, కట్ పీస్, కిరాణా షాపులు, బట్టల షాపులు స్టీల్ షాపులు, ఎలక్ట్రికల్ షాపులు, వెల్డింగ్ షాపులు, చాయ్ హొటల్, రెస్టారెంట్లు, బార్లు, హోటళ్లు, వైన్సులు, హాస్పిటళ్లు, విద్యాసంస్థలు, కటింగ్ షాపులు, సిమెంట్ షాపులు, మెడికల్ షాపులు, హార్డ్వేర్ షాపులు, రైస్ మిల్లులు, రైస్ షాపులు, జువెలర్స్ షాప్, అడ్డ మీద కూలీలు, హమాలీలు... ఇలా అనేక రకాల కార్మికులు 15 వేల మంది నారాయణఖేడ్ పట్టణంలో పని చేస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా షాపులలో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. నెలకు రూ.8 వేల నుంచి రూ.12 వేల జీతానికి పని చేస్తున్నారు. కొన్ని షాపులలో రూ.5 వేల నుంచి రూ.8 వేల వరకు మాత్రమే ఇస్తున్నారు. ఏ దుకాణంలో కూడా కనీసవేతన చట్టాన్ని అమలు చేయడం లేదని కార్మికులు వాపోతున్నారు. 12 నుంచి 14 గంటల వరకు పని చేస్తున్నా కనీస వేతనం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుకాణాల్లో టాయిలెట్ పోయడానికి బాత్రూమ్స్, రెస్ట్ రూమ్స్ లేవని పేర్కొంటున్నారు. తమ సమస్యలను పరిష్కరించడానికి ఎవ్వరూ ముందుకురావడం లేదని అంటున్నారు. నారాయణఖేడ్ పట్టణంలో లేబర్ కమిషన్ ఉందా లేదా అన్న చందంగా ఉందని వాపోతున్నారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ ఇవ్వడం లేదంటున్నారు. నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరుగుతున్నా కార్మికుల జీతాలు పెరగడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రిక్షానే ఆధారం



రిక్షా కార్మికుల పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది. 20 సంవత్సరాల నుండి రిక్షా తొక్కుకుంటూ.. దీని మీదనే ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నా. రిక్షా కార్మికులు రోడ్డుమీద పడ్డారు. ప్రభుత్వం మా జీవితాల్లో వెలుగులు నింపాలని వినతి.

- రిక్షా కార్మికులు యాదుల్, లక్ష్మయ్య, నజీర్

పండ్లు అమ్ముతూ..



తోపుడు బండ్లు మీద పండ్లు అమ్ముకుని బతికే వాళం. 12 సంవత్సరాల నుంచి తోపుడు బండ్ల మీదనే మా జీవనాధారం. షాపుల యజమానులు, పోలీసులు ఇబ్బంది పెడుతున్నారు. ప్రభుత్వం ఎలాంటి సహాయం చేయడం లేదు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలం ఇస్తే బాగుండు. బ్యాంకు రుణాలు ఇవ్వాలి.

- చాంద్ పాషా, తోపుడుబండి కార్మికుడు

గిరాకీ లేక..



ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాం. ధరలు పెరగడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. గిరాకీ లేక పోవడంతో కుటుంబం గడవలేని పరిస్థితి. పోలీసులు చాలాన్లు అధికంగా వేస్తూ వేధిస్తున్నారు. ఇండ్లు ఇళ్లస్థలాల సహాయం చేయాలని కోరుతున్నాం.

- రమేష్ ఆటో కార్మికుడు

బతుకులు అధ్వానం



హమాలీ కార్మికుల బతుకులు చాలా అధ్వానం. 20 సంవత్సరాల నుంచి హమాలీ కార్మికుడిగాపని చేస్తున్నాం. రూ.ఐదు నుంచి రూ.పది వరకు ఒక బస్తాకు ఇస్తున్నారు. కుటుంబం గడవాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వం ఎలాంటి సాయం చేయడం లేదు. అధిక ధరలతో అధ్వాన స్థితిలో ఉన్నాం. హమాలీ రేట్ పెంచి ప్రభుత్వం ఆదుకోవాలి.

- హమాలీ కార్మికుడు సంజీవులు

భూమి లేదు



భూమి లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నాం. మా ఊర్లో కూలీ దొరకడం లేదు. పట్టణంలో తక్కువ కూలీ ఇస్తున్నారు. మా కుటుంబం గడవాలంటే చాలా దయనీయ పరిస్థితిలో ఉంది. ప్రభుత్వం మాకు ఆదుకోవాలి. ధరల కనుగుణంగా కూల రేట్లు పెంచాలి

- కూలీలు రామయ్య, శంకర్

సమస్యలు పరిష్కరించాలి



పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగడంతో చాలీచాలని జీతాలతో కార్మికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇండ్లు, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూములు ఇవ్వాలి. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఉన్నతాధికారులకు విన్నవించినా పండించుకోవడం లేదు. కార్మిక చట్టాల అమలు చేయడం లేదు. కనీస వేతనం అమలు చేయడం లేదు. ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలి. కార్మిక సమస్యలపై పోరాటం కొనసాగిస్తాం. కార్మికులను ఐక్యం చేసి పోరాటం చేస్తాం.

- ఎస్ చిరంజీవి, సీఐటీయూ నాయకుడు

మీకు తెలుసా !

గజ్వేల్‌కు తొలిమంత్రి పదవి తెచ్చిన గీతారెడ్డి



నవ తెలంగాణ -గజ్వేల్, జహీరాబాద్

గజ్వేల్ ఎస్సీ రిజర్వేషన్ కోటాలో రెండుసార్లు పోటీ చేసి.. రెండుసార్లు మంత్రిగా గీతారెడ్డి బాధ్యతలు చేపట్టారు. అప్పటివరకు గజ్వేల్ అసెంబ్లీ స్థానానికి మంత్రి పదవి దక్కలేదు. 1989, 1985, 1999, 2004 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో గీతారెడ్డి పోటీ చేశారు. 1989 తొలిసారిగా గజ్వేల్ ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొంది కోట్ల విజయభాస్కర్‌రెడ్డి మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగా పని చేశారు. రెండోసారి 2004లో కాంగ్రెస్ అభ్యర్థిగా మరోసారి గెలుపొంది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలో పనిచేశారు. 2009 ఎన్నికల్లో జహీరాబాద్ నియోజకవర్గం ఎస్సీకి రిజర్వు చేశారు. మాజీ మంత్రి గీతారెడ్డి ఇక్కడి నుంచి పోటీ చేసి గెలుపొందారు. నాటి వైఎస్ ఆర్ మంత్రివర్గంలో టూరిజం సాంస్కృతిక కార్యక్రమాలు వెల్ఫేర్ శాఖలకు మంత్రిగా పని చేశారు.

అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి



నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్

అభివృద్ధి కావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ మండలంలోని భాణాపూర్ గ్రామం ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాలుగా నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆమడ దూరంలో కాంగ్రెస్ ఉంచిందన్నారు. తాను గెలిచిన నుండి నియోజకవర్గంలో విద్య వైద్యం ప్రజలందరికీ అందుబాటులో ఉంచానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేటట్టుగా అవినీతి లేకుండా ప్రజలకు చేరవేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాల నుండి అవినీతి అక్రమాలు దౌర్జన్యాలు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజు రాథోడ్, మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్, ఎంపీపీ తనయులు రమేష్ చౌహాన్,సర్పంచ్ కవిత చెన్ బసప్ప తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు పచ్చి అబద్ధాలు



వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు

నవ తెలంగాణ-నర్సాపూర్

తెలంగాణలో ప్రతిపక్ష పార్టీలకు బూతులు తిట్టడం తప్ప ఎజెండా లేదని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. గురువారం నర్సాపూర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సభకు హాజరైన మంత్రి హరీష్ రావు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తూ రైతును రాజు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రైతులకు 24 గంటల కరెంటు, రైతుబంధు రైతు బీమా పంటల పెట్టుబడి వంటి పథకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఈ మేరకు తెలంగాణలో సమృద్ధిగా పంటలు పండుతున్నా యన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు మళ్లీ ఆశీర్వదించి సీఎం కేసీఆర్‌ను మూడవసారి మళ్లీ సీఎంను చేయాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా సునీత రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

సునీత రెడ్డి విజయానికి కృషి చేస్తా

ఎమ్మెల్యే మదన్ రెడ్డి

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఇచ్చిన మాట ప్రకారం సునీత రెడ్డి విజయానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. సునీత రెడ్డి నేను ఇద్దరం కలిసి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ మేరకు బిఆర్ఎస్ అభ్యర్థి సునీత రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు

ప్రజలు తనను ఆశీర్వదించాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత రెడ్డి



ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి ప్రజలు ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతా రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు వెంకట్రాం రెడ్డి, రఘోత్తం రెడ్డి, జెడ్పీ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రం గౌడ్, జిల్లా కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి, జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్, ఎంపీపీ హరికృష్ణ, వెంకట్రామిరెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్, నాయకులు సత్యం గౌడ్, బిక్షపతి, నగేష్, రమణ గౌడ్, అశోక్ గౌడ్, శ్రీధర్ గుప్తా సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు





నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పలు పార్టీలకు చెందిన నాయకులు సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి సీఎం కేసీఆర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, బీజేపీకి చెందిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, కౌన్సిలర్ సునీత బాల్రెడ్డి, సంగారెడ్డి బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి రాధాకృష్ణ దేశ్పాండే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిల శ్రీకాంత్ గౌడ్, తోపాటు వారి అనుచరులు సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

బీఆర్ఎస్‌కు హొలియ దాసరి సంఘం మద్దతు ఇవ్వాలి



నవతెలంగాణ-మునిపల్లి : అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేశారని, అందుకు బీఆర్ఎస్ మరోసారి మద్దతు ఇవ్వాలని హొలియా దాసరి సంఘం నాయకులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చంటి రాహుల్ కిరణ్ కోరారు. మునిపల్లి మండలం బుదేరా చౌరస్తాలో గల హొలీయ దాసరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి బాలయ్య ఇంటికి చంటి రాహుల్ కిరణ్ వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు రెండోసారి బీఆర్ఎస్ టికెట్ రావడం సంతోషంగా ఉందన్నారు. చంటి క్రాంతి కిరణ్‌కు మద్దతుగా ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

అన్ని వర్గాలు చూపు కేసీఆర్ వైపే



నవతెలంగాణ-గజ్వేల్

అన్ని సామాజిక వర్గాలు, అన్ని కార్యవర్గాలు చూపు కేసీఆర్ వైపే ఉందని ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 11 వార్డు కౌన్సిలర్ చందనా రవీందర్ అన్నారు. గురువారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ గజ్వేల్ పట్టణాల్లో ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ప్రతి సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించడమే కాకుండా వారికి కావలసిన సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లు ఎన్నికల ముందు వచ్చి వెళ్లిపోయే పార్టీలన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మూడు గంటల కరెంటు మాత్రమే వస్తుందని ఆ తర్వాత పంట ఎండిపోయి రైతులు దిగులు చెందుతారన్నారు. తెలంగాణ ప్రభుత్వ 24 గంటల విద్యుత్, ప్రాజెక్టుల ద్వారా సాగునీటిని అందిస్తుందన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని 16 గ్రామాలలో బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. గజ్వేల్ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థిగా కేసీఆర్ పోటీ చేస్తుండడంతో అన్ని గ్రామాలలోని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. గురువారం గ్రామాలలో బూత్ కమిటీలను ఏర్పాటు చేసి కమిటీలో ఉన్న సభ్యులు ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నామని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి తెలిపారు. అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాల గురించి వివరించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య, వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్, సర్పంచులు భాస్కర్, అశోక్ తదితరులున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రచారం



నవతెలంగాణ-మద్దూరు

పల్లా రాజేశ్వర్ రెడ్డి ఒక కబ్జాకోరని అతనికి ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్పాలని జనగామ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం దూల్మిట్ట మండలంలోని రెడ్యా నాయక్ తండ, కూటిగల్ గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఒక కబ్జాకోరని తన సొంత పార్టీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాంగ్రెస్ చేసిందని, తెలంగాణ ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ రాష్ట్ర సంపాదన దోచుకుంటూ నిజాం నిరంకుశ పాలన సాగిస్తున్నారన్నారు. మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, కొండాపూర్ ఎంపీటీసీ ఇస్లావత్ నంకు, మహిళ మండల అధ్యక్షురాలు గుండెగోని లలిత మల్లేశం, మద్దూరు మండల ఇంచార్జ్ ఇట్టబోయిన కనక చంద్రం, రేబర్తి పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మేక మల్లేశం, సందిటి లక్ష్మి, లాకావత్ యాదగిరి నాయక్, మండల నాయకులు కామిడీ రమణారెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మీనగర్‌లో కౌన్సిలర్ చంద్రారెడ్డి విస్తృత ప్రచారం



నవతెలంగాణ ఐడిఎ బొల్లారం

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ప్రచార పర్వం జోరుగా కొనసాగుతోంది. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వాడవాడలా ప్రచారాన్ని హొరెత్తిస్తున్నారు. గురువారం లక్ష్మీనగర్ కాలనీలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీతోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని ఓటర్లకు వివరించారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధికి చెందిన 'మా అంబే మహిళా సేవా సమితి' ఆరవ వార్షికోత్సవ వేడుకలను లక్ష్మీనగర్‌లో నిర్వహించారు. వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళా సేవా సమితి సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ మహిళలు సంఘంగా ఏర్పడి స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమ న్నారు. సంఘం అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. అనంతరం కౌన్సిలర్ చంద్రారెడ్డిని సంఘం మహిళలు ఘనంగా సన్మానించారు. కౌన్సిలర్లు వి.నీహారిక, గోపాలమ్మ, చంద్రయ్య, స్థానిక నాయకులు వి.యాది రెడ్డి, సంపత్ రెడ్డి, రమణయ్య, కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, సందీప్, దీప్తి రెడ్డి, రాజ్ గోపాల్ (మున్సిపల్ బి.ఆర్.ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు), భాస్కర్ (మాజీ వార్డ్ మెంబర్), దిననాథ్, రాజారామ్, వెంకటయ్య, మోహన్ రెడ్డి, ఉద్యానంద్ లక్కన్, శేఖర్, నరేందర్, శ్రీరామ్ తీవారీ, రవితేజ, సతీష, చిన్న, దిగంబర్, వెంకటేష్, బప్పి, సురేష్, రమేష్, సంతోష్ పాల్గొన్నారు.

హరీశ్‌రావుకు లక్షన్నర మెజారిటీ లక్ష్యం



నవతెలంగాణ-నంగునూరు

బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి హరీశ్‌రావుకి లక్షన్నర మెజార్టీయే లక్ష్యంగా పని చేయాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి సూచించారు. గురువారం నంగునూరు మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాంపూర్, మగ్దుంపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వివిధ కుల సంఘాల నాయకులు హరీశ్‌రావుకు ఓటేస్తామని తీర్మానాల పత్రాలను మండలంలోని బీఆర్ఎస్ నాయకులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, జడ్పీటీసీ తడిసిన ఉమా, సర్పంచులు ఆనగోని లక్ష్మీ, మయోజు పద్మ చక్రపాణి,ఉప సర్పంచులు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, కిష్టారెడ్డి, రహీం పాషా, నాయకులు వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, మల్లయ్య, సారయ్య, మహిపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గోవిందారం రవి, పురేందర్, పర్శరాములు, మణి, గుడికందుల పద్మ, నాగలక్ష్మి, రాములమ్మ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవండి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవ తెలంగాణ - పటాన్ చెరు

ప్రజల కష్టసుఖాల్లో వెన్నంటి నిలుస్తూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. గురువారం పటాన్ చెరు పట్టణంలోని చైతన్య కాలనీ, అంబేద్కర్ యువజన సేవా సమితి సభ్యులు ఆయనకు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించారు. గురువారం కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పది సంవత్సరాలుగా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకొని ప్రతిపక్ష పార్టీలు నేడు అభివృద్ధి చేస్తామంటూ ప్రచారాలు చేయడం సిగ్గుచేటు అన్నారు.అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న టీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, వెంకటేష్, శ్రీ రాములు, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

అందోల్‌లో క్రాంతి కిరణ్ గెలుపు ఖాయం



నవతెలంగాణ జోగిపేట

అందోలులో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ గెలుపు ఖాయమని అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 10,11,12 వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమాలు ప్రవేశపెట్టారని, బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజలకు ఎంతో భరోసాగా ఉందని ఆయన అన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామ గౌడ్, శివ శేఖర్, వీరభద్రరావు, శ్రీధర్, వెంకటేశం, శ్రీకాంత్, సునీల్, రవీంద్ర గౌడ్, శంకర్, మహేష్, నాగరాజు, అశోక్, లక్ష్మణ్, ఫైజల్, ఆనంద్, వాజీద్, రఫిక్, గోరే, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఓటు వేయాలి



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కి ఓటు వేసి రుణం తీర్చుకోవాలని గజ్వేల్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు బావానందపూర్, శివారు వెంకటపూర్, దామరకుంట, కాశిరెడ్డిపల్లి, వర్ధరాజ్‌పూర్, ఎర్రవల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, సీనియర్ నాయకులు బబ్బూరి మల్లేశం గౌడ్, తుప్పతి బిక్షపతి, ర్యాకం యాదగిరి, గుర్రాల నర్సింలు, పత్తి నర్సింలు యాదవ్, అప్పాల రమేష్ తదితరులున్నారు.

నవతెలంగాణ 6
సిద్దిపేట
శుక్రవారం | 17 నవంబర్ 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ వడ్డెర కులస్తులు మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎంపీపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న సంక్షేమానికి ఆకర్షితులై గ్రామానికి చెందిన కాంగ్రెస్ వడ్డెర కులస్తులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కులస్తులు, తదితరులున్నారు.

అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

సూడా చెర్మెన్ మారెడ్డి రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాంపూర్ తోర్నాల గ్రామంలో హరీశ్‌రావుకు మద్దతుగా సూడా చెర్మెన్‌తో పాటు ఎంపీపీ శ్రీదేవి రామచంద్రరావు, జెడ్పీటీసి శ్రీహరి గౌడ్ బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సహకారంతో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు హరిగోస పడ్డారని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్ ధర 400 నుంచి వెయ్యి రూపాయలకు పెంచిందన్నారు. అదేవిధంగా పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి సామాన్య ప్రజలను నడ్డి విరుస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు రైతుభీమా పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. మండల పార్టీ అధ్యక్షులు ఎర్ర యాదయ్య, వైస్ఎంపీపీ యాదయ్య, సర్పంచ్‌లు ఏర్పుల బిక్షపతి, ఏలదేవయ్య పాల్గొన్నారు.

భూ నిర్వాసితుల పక్షపాతి కేసీఆర్

నవతెలంగాణ-గజ్వేల్



భూ నిర్వాసితుల పక్షపాతి కేసీఆర్ అని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలో ఆర్అండ్ఆర్ కాలనీ సింగారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎండి గులాంతో కలిసి దేవి రవీందర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆర్అండ్ఆర్ కాలనీ అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే భూనిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే అది సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. మోసపోతే గోసపడతామని, ఎన్నికలు రాగానే నాయకులు చాలామంది వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి, రాజు ఎండి మతిన్ నవీన్ పాల్గొన్నారు.

కంటి ముందు కనిపించే నేత హరిశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట

కండ్ల ముందు కనిపించే అభివృద్ధి, ప్రతి నిత్యం ప్రజల కోసం ఇంటి ముందు కనిపించే నాయకుడు హరిశ్‌రావు అని, ఈసారి మెజార్టీ రికార్డు తిరిగ రాద్దామని సివిల్ సప్లై కమిటీ మెంబర్ దరిపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కరపత్రాలు, సిద్దిపేట అభివృద్ధి మీద రూపొందించిన ప్రగతి పుస్తకాలు పంపిణీ చేశారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న మంత్రిని ఆశీర్వదించాలన్నారు. లక్షన్నర భారీ మెజార్టీ సాధనలో మనం భాగస్వామ్యం అవుదామన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని, మరోసారి అభివృద్ధికి ఓటు వేద్దామన్నారు. ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకున్న మంత్రి హరీశ్‌రావు ప్రజల మనిషి అన్నారు.

బీజేపీలో ముగ్గురు ఇండిపెండెంట్ అభ్యర్థులు సస్పెండ్

నవతెలంగాణ-సిద్దిపేట

పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తూ, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీలో నిలిచిన ముగ్గురు అభ్యర్థులను పార్టీ నుంచి సస్పెండ్ చేశామని బీజేపీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. సిద్దిపేట నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన పిల్లి సాయికుమార్, గుమ్మడి శ్రీశైలం, గజ్వేల్ నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన దాసరి భానుచందర్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేశామన్నారు. బీజేపీ క్రమశిక్షణ గల పార్టీ అని, పార్టీ తీసుకునే చర్యలకు ఎవరు అతీతులు కారన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు విరుద్ధంగా వ్యవహరించిన వేటు తప్పదన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌లకు ఇవే చివరి ఎన్నికలు

ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



బీజేపీ, కాంగ్రెస్‌లకు ఇవే చివరి ఎన్నికలని, ఓట్లు వేస్తే దేశం అధోగతి పాలవుతుందని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో కేసీఆర్ గెలుపు కోసం స్థానిక కోట మైసమ్మ నుంచి ఇంద్ర పార్క్ అంబేద్కర్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మరో 20 ఏళ్ల పాటు బీఆర్ఎస్‌యే అధికారంలో ఉంటుందన్నారు. నియోజకవర్గంలో బీజేపీ ఊసేలేదన్నారు. కాంగ్రెస్‌కి డిపాజిట్ కూడా రాదన్నారు. గజ్వేల్‌లో సీఎం చేసిన అభివృద్ధిని చూసి కేసీఆర్‌ను ప్రజలు లక్ష మెజార్టీతో గెలిపిస్తాన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, కౌన్సిల్ సభ్యులు బొగ్గుల చందు, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, అర్చన శివకుమార్, శ్యామల మల్లేష్ యాదవ్, రజిత గౌడ్, కూరాకుల శ్రీనివాస్, మామిడి విద్య రాణి శ్రీధర్, రహీముద్దీన్, గంగిశెట్టి చందన రవీందర్, అత్తిలి శ్రీనివాస్, సహిన సమీర్, అల్వాల బాలేష్, ఉప్పల మెట్టయ్య, తలకొక్కల భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, లక్ష్మి కిషన్ రెడ్డి, గుంటుకు శిరీష రాజు, గోపాల్ రెడ్డి తదితరులున్నారు.

హరీశ్‌రావును భారీ మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-చిన్నకోడూరు



ప్రజల కష్టసుఖాలు బాగా తెలిసిన మంత్రి హరీశ్‌రావుకే ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని చిన్నకోడూరు ఎంపిపి కూర మాణిక్యరెడ్డి కోరారు. మండలంలోని ఎల్లాయపల్లి గ్రామంలో సిద్దిపేట శాసన సభ బీఆర్ఎస్ అభ్యర్థి హరీశ్‌రావు పక్షాన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సమస్యలు ఉన్నాయని క్షణికావేశంలో ఇతర పార్టీల అభ్యర్థులకు ఓట్లు వేయొద్దనీ, మంత్రి హరీశ్‌రావు దృష్టికి మీమీ గ్రామంలోని సమస్యలు తీసుకెళ్ళి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగేవని కానీ నేడు 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్‌పర్సన్ కొండంత వనిత రవిందర్ రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షులు పాపయ్య, పీఏసీఎస్ చైర్మన్‌లు సదానందం, కనకరాజు, గ్రామసర్పంచ్ మహేందర్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పఠనా సామర్థ్యం పెంచాలి

జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని నెంటూర్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి)పై ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు జరిగే కాంప్లెక్స్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా విద్య అధికారి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి పిల్లలకు పాఠ్యపుస్తకాలను, పీరియడ్ ప్లాన్లను, వర్క్ షీట్లను అనుసంధానం చేస్తూ విద్యార్థులకు బోధించాలన్నారు. ఈ పద్ధతిని అనుసరిస్తే విద్యార్థుల సామర్థ్యాలు గణనీయంగా పెరుగుతాయన్నారు. అలాగే వర్క్ షీట్లలో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించడానికి పెట్టినటువంటి అభ్యాస పత్రాలను చేయించాలని వాటిని క్రమం తప్పకుండా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, గ్రంథాలయ పుస్తకాలను విద్యార్థులు తప్పులు లేకుండా చదివే సామర్థ్యాన్ని పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కనకరాజు, వెంకటేశ్వర్ గౌడ్ తదితరులున్నారు.

అభివృద్ధిని చూసి గెలిపించండి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ హుస్నాబాద్ మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో మీర్జాపూర్, జిల్లెళ్లగడ్డ, నాగారం గ్రామాలలో ప్రచారం చేపట్టారు. వొడితల సతీష్ కుమార్‌ను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు పెంద్యాల ఐలయ్య, మత్స్యకార అక్కన్నపెట మండల అధ్యక్షులు గంగదరి రాజయ్య, గంగరవెని అశోక్, బొడిగే కనుకయ్య, పిట్టల స్వామి, రాజు, కృష్ణ, శ్రీను, లక్ష్మి, దేవక్క, కనుకవ్వ, మహేశ్వరి, శేఖర్, రమేష్, బిక్షపతి, రవి, రాకేష్, నర్సయ్య, తిరుపతి, శ్రీధర్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన సీఎంను గెలిపించండి

నవతెలంగాణ-గజ్వేల్



నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన కేసీఆర్‌ని మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షులు బెండే మధు అన్నారు. గురువారం మండలంలోని బెజగామ గ్రామంలో బీఆర్ఎస్ ఇంటింటి నిర్వహించారు. ఈ సందర్భంగా బెండే మధు మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌ను మూడోసారి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. పార్టీలకు అతీతంగా కేసీఆర్ సంక్షేమ పథకాలను అందరికి అందించారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అమరావతి, జడ్పీటిసి పంగ మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ బేల్దే కృష్ణ గౌడ్, సమన్వయ కమిటీ సభ్యులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, నేతలు దయాకర్ రెడ్డి, వెంకట్ నర్సింహారెడ్డి, చిన్న మల్లయ్య, భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, బొల్లారం ఎల్లయ్య రఘుపతి రెడ్డి, తాటికొండ మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ అండాలమ్మ సత్తయ్య, ఎంపిటిసి గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సాయిలు, నేతలు చిట్యాలమధుసూదన్ రెడ్డి, పూస స్వామి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

గతుకుల గజ్వేల్‌ని బతుకుల గజ్వేల్‌గా మార్చిన ఘనత సీఎందే

వార్డు కౌన్సిలర్ మహమ్మద్ రహీం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గతుకుల గజ్వేల్‌గా ఉన్న ప్రాంతాన్ని బతుకుల గజ్వేల్‌గా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని 10వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ రహీం అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడుతూ పదేళ్ల క్రితం సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా రావడమే నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో 70ఏళ్ల ముందుకు తీసుకువెళ్లిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారిన గజ్వేల్ నియోజకవర్గ ప్రజల బతుకులు మార్చే నాయకులు సీఎం కేసీఆర్ అన్నారు. ఈనెల 30న గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి లక్ష మెజారిటీతో సీఎం కేసీఆర్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులుగంగిశెట్టి రాజు, బండిఅరుణ్, నర్సింలు, యాదగిరి, రమేష్, శివసాగర్ పాల్గొన్నారు.

మాయ మాటలు చెప్పి మోసం చేసే నాయకులను నమ్మొద్దు

మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్

నవతెలంగాణ-మిరుదొడ్డి



మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసే నాయకులను ప్రజలు నమ్మవద్దని మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ అన్నారు. గురువారం మండలంలోని కాసులాబాద్, లక్ష్మీనగర్, ఆరేపల్లి, ధర్మారం గ్రామాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ గెలిచి హ్యాట్రిక్ సాధిస్తారన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు. మరోసారి మాటలతో మోసం చేసే నాయకులకు ఓటుతో ప్రజల గుణపాఠం చెప్పాలన్నారు. ఈ ప్రచారంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తనయుడు పృధ్వి కృష్ణ రెడ్డి, ఎంపీపీ సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, బీఆర్ఎస్ నాయకులు తోట కమలాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బాలరాజు, బాల నరసింహులు, సిద్ధి భారతి, భూపతి గౌడ్, సత్యనారాయణ, ఎంపీపీ గజ్జల సాయిలు, జడ్పీటిసి లక్ష్మీ లింగం, సత్యనారాయణ, తోట దుర్గారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-జగదేవపూర్

మండల కేంద్రంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్ గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం మండల కేంద్రంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు రోడ్డు షో ద్వారా ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ప్రచారంలో ఎఫ్డీసి చైర్మెన్ ప్రతాప్ రెడ్డి, ఎంఎల్‌సి యాదవ రెడ్డి హాజరవుతున్నారన్నారు. అణగారిన వర్గాల ఆశజ్యోతి సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచడం కోసం రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-రాయపోల్ : 33 కేవీ రాయపోల్ మండల కేంద్రంలో సబ్‌స్టేషన్ మరమ్మతు పనుల కారణంగా శుక్రవారం విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఎడీ శ్రీనివాస్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా రాయపోల్ మండల కేంద్రం, తిమక్‌పల్లి, కొత్తపల్లి, చిన్న మాసాన్‌పల్లి, టెంకంపెట్, చౌదర్ పాలెం గ్రామాలలో ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు 3 ఫేజ్, 1 పేజ్ విద్యుత్ సరఫరా ఉండదని, ప్రజలందరూ ఈ విద్యుత్ అంతరాయానికి సహకరించాలని కోరారు.

ఎక్సైజ్ అధికారుల తనిఖీలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ సరిహద్దు ప్రాంతంలోని చెక్‌పోస్ట్ వద్ద, ఝరసంఘం మండలంలోని తోటి నాయక్‌తండా, రామచంద్రనాయక్ తండాలలో జరిపిన దాడులలో 4200 లీటర్ల బెల్లం ఊట, 60 లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశామని ఎక్సైజ్ సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. గురువారం సరిహద్దు సమీపంలోని సమీపం లోని ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు వెహికిల్ తనఖీలో భాగంగా 60 లీటర్ల గోవా మద్యం సీజ్ చేశామ న్నారు. సీఐ మోహన్ కుమార్, ఎస్ఐలు రమేష్, గిరి అంజయ్య, పృథిరాజ్, అనిల్, హెడ్‌కానిస్టేబుల్స్ యాదయ్య, హలీం, కానిస్టేబుల్స్ అంజిరెడ్డి, రమేష్, రామారావు పాల్గొన్నారు.

ఒక రోజు తేడాతో తల్లీ కొడుకు మృతి



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

ఒక రోజు తేడాతో అనారోగ్యంతో తల్లీ కొడుకు మృతి చెందిన సంఘటన బొల్లారంలో చోటు చేసుకుంది. బీరప్ప బస్తీకి చెందిన లక్ష్మమ్మ(55) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. గురువారం ఆమె కుమారుడు పున్నం (30) మృతి చెందాడు. మృతునికి భార్యా ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియలకు డబ్బులు లేని పరిస్థితి. విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు కెజిఆర్ ఆనంద కృష్ణారెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

గ్రామాల్లో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కల్హేర్



ప్రజా సంక్షేమం కో సం పాటుపడే బీఆర్ఎస్ ప్రభుత్వానికే మరోసారి పట్టం కట్టాలని కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి ఆత్మ చైర్మన్ రామ్ సింగ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే హ్యాట్రిక్ విజయం ఖాయమని నారాయణఖేడ్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి భారి మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. గురువారం మండలంలోని మీరాన్‌పేట, రాపర్తి అలీ ఖాన్ పల్లి గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డికు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎంపీపీ తనయులు జలంధర్, గ్రామ ఉపసర్పంచ్ తనయులు శివరాంపల్లి రాజు, వార్డు మెంబర్లు మల్లేశం, గ్రామ యూత్ అధ్యక్షులు కుదూస్ పటేల్, సీనియర్ నాయకులు బొక్క భూమయ్య, ముప్పిడి సాయిలు, అన్నారావు పంతులు, శ్రీనివాస్ గౌడ్, బీరుగొండ, కిషోర్, కూలి నాగయ్య, కోరుదు మోహన్, వడ్ల కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

సిర్గాపూర్ గ్రామం నుండి బీఆర్ఎస్ నారాయణఖేడ్ సీనియర్ శంకరయ్య స్వప్న సర్పంచ్, బీరప్ప ఎంపిటిసి, కార్యకర్తలు 250 మంది కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ లో చేరికలు చేరడం జరిగిందని మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు ఆరు గ్యారంటీలకు పథకం అందరికీ ఇస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

• ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవ తెలంగాణ-పటాన్ చెరు

పోరాడి సాధించుకున్న తెలంగాణను దశాబ్దికాలంగా దేశానికి ఆదర్శంగా నిలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రతి పల్లె అభివృద్ధి పథంలో పయనిస్తూ ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలందరూ ఆలోచించి ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పటాన్‌చెరు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అమీన్పూర్ మండలం ఐలాపూర్, పటాన్‌చెరు మండలం ముత్తంగి డిఎస్ కాలనీలలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభల్లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడారు. మేనిఫెస్టోలను అమలు చేయని చరిత్ర కలిగిన కాంగ్రెస్ ప్రజలను మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మోసపోతే గోస పడే పరిస్థితులు ఉంటాయని, ఓటు వేసే ముందు ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 30న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అధికారం అందించాలని విజ్ఞప్తి చేశారు. డిఎస్ కాలనీకి చెందిన వార్డు సభ్యులు రోకియా బేగం, నాయకులు సల్మాన్, రాము, గడీల విజయ్ గౌడ్, వినీతా రెడ్డి, సాయి కుమార్, తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సర్పంచులు కృష్ణ, ఉపేందర్, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, మెరాజ్ ఖాన్, మాణిక్ యాదవ్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జహీరాబాద్ నిధులన్నీ సిద్దిపేట, గజ్వేల్‌కు..

• కాంగ్రెస్ అభ్యర్థి ఏ.చంద్రశేఖర్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ప్రజలు కట్టిన పన్నులను హరీశ్‌రావు ఎత్తుకుపోతుంటే కనీసం ప్రశ్నించలేని అసమర్థ వ్యక్తి స్థానిక ఎమ్మెల్యే అని మాజీ మంత్రి, జహీరాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏ.చంద్రశేఖర్ విమర్శించారు. గురువారం 'వస్తున్నా.. మీ కోసం' కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి, హుగ్గెళ్లి తండా, అల్గోల్, దిడ్గి, కొత్తూర్ (బి), బుర్దిపడ్, తుంకుంట, భూచినెళ్లి, సత్వార్, చిరాక్‌పల్లి, మురీతండాలో కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జహీరాబాద్‌కు నిధులు తేవడంలో ఎమ్మెల్యే విఫలం చెందారన్నారు. జహీరాబాద్ పట్టణం పక్కనే ఉన్న గ్రామాలను మున్సిపాలిటీలో కలిపి అన్యాయం చేశారన్నారు. మున్సిపాలిటీని నిర్లక్ష్యం చేశారన్నారు. మళ్లీ కొత్తగా గ్రామాలను కలిపి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ చెయ్యిగుర్తుకు ఓటు వేసి తనను గెలిపించిన వెంటనే రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తానన్నారు. ఎమ్మెల్యే వస్తే ప్రజలు స్వాగతం పలకాలి... ఇక్కడ ప్రజలు అడ్డుకుని తరిమికొడుతున్నారని అన్నారు. పనికిమాలిన ఎమ్మెల్యే కాబట్టే ప్రజలు ఛీ కొడుతున్నారన్నారు. జహీరాబాద్‌కు ఎన్నో పరిశ్రమలు, కంపెనీలు వచ్చినా అభివృద్ధి కాలేదన్నారు. ఉద్యోగాల విషయంలో స్థానికులకు అన్యాయం చేసి సిద్దిపేట, గజ్వేల్‌కు దోచిపెట్టారన్నారు. సోనియా గాంధీ కృషితో తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, కేసీఆర్ దొంగ దీక్షలతో కాదని, జహీరాబాద్ నియోజకవర్గం ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారని తెలిపారు.జహీరాబాద్ మండల అధ్యక్షులు నరసింహ రెడ్డి, పాల్గొన్నారు.

ప్రతి గింజను కొంటాం

• పుల్కల్ పీఏసీఎస్ చైర్మన్ అనంతరావు కులకర్ణి



నవతెలంగాణ-పుల్కల్

ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఉల్కల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అనంతరావు కులకర్ణి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటను కొనుగోలు చేసేందుకు తమ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి కనీస మద్దతు ధర రూ.2,203, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2,183 ధరను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కువ నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు వెంటనే తూకం చేస్తున్నామన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీలతో తమకు కేటాయించిన రైస్ మిల్లులకు తరలిస్తున్నామన్నారు కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు కావాల్సిన కనీస మౌలిక వసతులు కల్పించామన్నారు. ఇప్పటివరకు సుమారు 20 లారీల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. సిబ్బంది రైతులకు ఇబ్బందులు కలిగిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. సీఈఓ నాగయ్య రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలి

నవ తెలంగాణ-న్యాల్‌కల్



'ఈ ఎన్నికల్లో ప్రజలు ఓటర్లు అమూల్యమైన ఓటు బీఆర్ఎస్‌కు వేసి గెలిపించుకోవాలి. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోకండి. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ కష్టాల్లో పడతారు' రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి టి.హరీశ్‌రావు అన్నారు. గురువారం హద్నూర్ ప్రచార సభ స్థానిక సర్పంచ్ వీరమని రాజ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మరోమారు బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని, ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గెలిస్తే పేదలకు లబ్ది జరుగుతుందని జహీరాబాద్ ఎంపీ బిబి పాటిల్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలుస్తామన్నారు. సర్పంచ్ వీరమని రాజ్ కుమార్, ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఉమాకాంత్ పాటిల్, తన్వీర్, నరోత్తం రవీందర్, జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, అంజమ్మ నరసింహారెడ్డి, చంద్రప్ప, ప్రవీణ్, గౌసొద్దీన్, మారుతి యాదవ్, పీటర్ ఉన్నారు.

క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచికగా 'మెర్రీ మిక్సింగ్'

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో 'మెర్రీ మిక్సింగ్' పేరిట వినోదభరితమైన కేక్ మేకింగ్ కార్యక్రమాన్ని ఈనెల 24వ తేదీన నిర్వహించనున్నట్టు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. క్రిస్మస్ ఆనందాన్ని పంచేందుకు వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులను ఆహ్వానిస్తూ ఆతిథ్య (హాస్పిటాలిటీ) విభాగం ఈ వేడుకను నిర్వహిస్తోంది. క్రిస్మస్ సీజన్ సమీపిస్తున్నందున, ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రుచికరమైన స్నాక్స్, ట్రీట్లతో జరుపుకోవడాన్ని గీతం ప్రోత్సహిస్తోంది. వర్ధమాన ఇంజనీర్లు, మేనేజర్లు, శాస్త్రవేత్తలు, ఫార్మసిస్టులు, ఆర్కిటెక్ట్ లు, ఇతర విభాగాల విద్యార్థులను ఒకచోట చేర్చడం లక్ష్యంగా ఈ కేక్ మిక్సింగ్ వేడుకలను నిర్వహిస్తున్నారు.మెర్రీ మిక్సింగ్' వేడుకను నిర్వహించడాన్ని, పండుగ సీజన్ ను ఉత్సాహభరితం చేయడానికి సంతోషిస్తున్నట్టు ఆతిథ్య విభాగం డిప్యూటీ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తెలిపారు. ఈ వేడుక తమ ప్రాంగణంలో ఆనందం, ఉత్సాహాన్ని నింపడమే గాక తమ విద్యార్థుల మధ్య ఐక్యత, వేడుకల భావాన్ని పెంపొందిస్తుందని తాము విశ్వసిస్తున్నామన్నారు.మెర్రీ మిక్సింగ్' వేడుక కోసం విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా చూడడమే కాక, ఇందులో పాల్గొనమని తమ తోటివారిని కూడా ప్రోత్సహిస్తున్నట్టు అంబిక తెలియజేశారు.

మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్

నవతెలంగాణ-పుల్కల్



ముచ్చటగా మూడవసారి బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షులు మాచర్ల విజయ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అధికార దాహంతో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ హయాంలో దామోదర్ రాజనర్సింహ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేయలేని అభివృద్ధి పనులు ఇప్పుడు ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రజలను పక్కదోవ పట్టించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. క్రాంతి కిరణ్‌కు వస్తున్న ప్రజా ధారణ చూసి కాంగ్రెస్ నాయకులకు చెమటలు పడుతున్నాయన్నారు. చంటి క్రాంతి కిరణ్ 40 వేల మెజార్టీతో గెలిపించుకొని అందోల్ గడ్డపై మళ్లీ గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు.

18న ముదిరాజ్ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-జోగిపేట

ఈ నెల 18వ తేదీన జరిగే ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు పి.నారాయణ కోరారు. గురువారం అందోల్ మండల పరిధిలోని మసానిపల్లి గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అందోల్ నియోజకవర్గంలోని 9 మండలాల ముదిరాజ్ బంధువులు హాజరవు తున్నారన్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, సినీ హీరో బిత్తిరి సత్తి, ఫిషరీస్ రాష్ట్ర అధ్యక్షులు పిట్టల రవీందర్ పాల్గొంటున్నారన్నారు. స్థానిక క్లాక్ టవర్ నుంచి ర్యాలీగా బయలుదేరి శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమం జరుగుతుందన్నారు. ముదిరాజులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని ఆరోపణలు వినిపిస్తు న్నాయని, ఈ విషయంలో సిట్టింగ్‌కు ఖరారు చేయడంతో అవకాశం దక్కలే దన్నారు. రాష్ట్ర ముఖ్య నాయకులు ఇటీవల సీఎం కేసీఆర్‌తో మాట్లాడా రని చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ముదిరాజులను బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చారన్నారు. సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించారని, రాబోవు బహి రంగ సభల్లో అంశాలపై ప్రసంగిస్తారని తెలిపారు. ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ నాయకులు డిబి నాగభూషణం, మండల అధ్యక్షులు తెనుగు గంగాధర్, నాయకులు మల్లేశం, శ్రీను, బాగయ్య, శంకరయ్య, నవీన్, సాయి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-కంది

మండలంలోని చిమ్మాపూర్, కంది, మామిడి పల్లి, కవలంపేట్, చేర్యాల తదితర గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. చింత ప్రభాకర్ సమక్షంలో వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొండల్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ నరహరి రెడ్డి, సి డి సి చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి,ఎంపీటీసీ నందకిషోర్, ఆత్మ కమిటీ చైర్మన్ క్రిష్ణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విల్వర్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఖాజా ఖాన్, బి ఆర్ యుయస్ నాయకులు రామ్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దొంగలను గద్దె దించడమే లక్ష్యం

సంగారెడ్డి బీఎంపీ అభ్యర్థి పల్పనూరి శేఖర్

నవతెలంగాణ-సంగారెడ్డి



దొంగలను గద్దె దించడమే లక్ష్యమని సంగారెడ్డి బీఎంపీ అభ్యర్థి పల్పనూరి శేఖర్ అన్నారు. బహుజన్ ముక్తి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్పనూరి శేఖర్ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎస్ఐ చర్చి గ్రౌండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ సంగారెడ్డి కొత్త బస్టాప్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పల్పనూరి శేఖర్ మాట్లాడుతూ గత పాలకులు ప్రజల్ని పూర్తిగా విస్మరించారని, ప్రజల సమస్యల్ని పట్టించుకోకుండా గాలికి వదిలేశారని, సంగారెడ్డి నియోజకవర్గానికి వాళ్ళు చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేస్తామని గెలుపొందిన ఈ నాయకులు ప్రజలకు అందుబాటులో లేకుండా, ప్రజా సమస్యల్ని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. సంగారెడ్డి నియోజకవర్గం ప్రజలు మీ అమూల్యమైన ఓటు బహుజన్ ముక్తి పార్టీ మంచం గుర్తు కి వోట్ వేసి బారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. బహుజన్ ముక్తి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు దాస్ రామ్ నాయక్, బహుజన్ ముక్తి పార్టీ నేషనల్ జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ ఫైముద్దీన్, ముస్లీం నాయకులు నుమాన్,రెహాన్, అబ్దుల్ ఖాదర్, నరేష్,ప్రవీణ్, వెంకట్ రెడ్డి, అజర్, అబ్దుల్ ఖరీమ్,మజర్, పప్పు, రమేష్, కళ్యాణ్, అనంతయ్య, బహుజన్ ముక్తి పార్టీ గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జర్నలిస్టులకు సన్మానం

నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్



వాస్తవ వార్తలు రాయాలని జాతీయ జర్నలిస్టు దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. జాతీయ జనరలిస్ట్ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని పత్రిక, ఎలక్ట్రిక్ మీడియా మిత్రులతో సమావేశం ఏర్పాటు చేసి వారిని శాలువాతో సన్మానించారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,మున్సిపల్ ఛైర్మెన్ రుబీనా నజీబ్,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ ముజామిల్ పాల్గొన్నారు.

మున్సిపల్ వార్డుల్లో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ జోగిపేట



జోగిపేట మున్సిపల్ పరిధిలోని 10, 11, 17 వ వార్డులలో గురువారం కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహ గెలుపు ఖాయమని నాయకులు తెలిపారు. హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో 6 సంక్షేమ పథకాల గురించి క్లుప్తంగా వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, చిట్టిబాబు, నాయకులు ప్రవీణ్, నాగరాజు, దుర్గేష్, చందర్, శరత్ బాబు, కృష్ణ, మధు, సురేష్, శ్రీనివాస్, రాజశేఖర్, సందీప్, రాములు, రాజు, శ్రీను, యాదగిరి, గోహేర్, కాజా, అనిల్, జి షాన్ పాల్గొన్నారు.

కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

నవ తెలంగాణ-మద్దూరు



ఈ నెల 18న చేర్యాలలో జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ..జనగామ నియోజకవర్గ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి,గెలుపు కోసం నిర్వహించే కెసిఆర్ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు,ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ మైనార్టీ ఇంచార్జ్ ఖజా ఆరిఫ్,వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్, సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి,నాయకులు పుట్ట వెంకటరమణారెడ్డి,బర్మా రాజ మల్లయ్య,ఉపసర్పంచ్ బెడద కుమారస్వామి, మేక మాధవి గోపాల్, పిఏసీఎస్ డైరెక్టర్ మేక మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ జిన్నారం

జిన్నారం మండలం పెద్దమ్మ గూడెం గ్రామానికి చెందిన పలువురు బీజీపీ నాయకులు జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు జిన్నారం మండల కాంగ్రెస్ శ్రేణులు తెలిపాయి .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిన్నారం మండల నాయకులు మాజీ సర్పంచ్ మద్దూరు పటేల్ అశోక్ పాల్గొన్నారు.

ఆదరించండి.. ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తాం

మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ జహీరాబాద్

అన్ని వర్గాల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యం గత తొమ్మిది సంవత్సరాలలో అందరికీ అన్ని విధాల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని, మళ్లీ ఆదరిస్తే ఇంకా అభివృద్ధి చేస్తామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని వివిధ కళ్యాణ మండపాలలో వివిధ కుల సంఘాలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే అన్ని వర్గాల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సిద్దిపేటతో సమానంగా జహీరాబాద్ ను కూడా అభివృద్ధి చేశాం ఇది జహీరాబాద్ వాసులకు తెలుసని అన్నారు. కేవలం ఎన్నికల కోసం వచ్చినటువంటి వారికి అభివృద్ధి ఎలా తెలుస్తుంది స్థానికంగా ఉండే వారికే తెలుస్తుందని అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని బసవ మండపం షట్కార్ కళ్యాణ మండపం అతిథి హోటల్లో నిర్వహించిన టువంటి వివిధ సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని వారి సంక్షేమానికి తీసుకుంటున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు వచ్చే ఎన్నికల్లో జహీరాబాద్ శాసనసభ్యునిగా మాణిక రాములు భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్ ఎమ్మెల్యే మాణికరావు టీఎస్ఐడిసి ఛైర్మన్ మహమ్మద్ తన్వీర్ ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ నరోత్తం డిసిఎంఎస్ ఛైర్మన్ శివకుమార్ మాజీ మున్సిపల్ ఛైర్మన్లు మహంకాళి శుభాష్ గుప్తా, అల్లాడి నర్సింలు, ముత్యాల లావణ్య చందు ,షబానా తంజీంలతోపాటు నాయకులు మంజుల సరస్వతి రెడ్డి ,షీలా రమేష్, మాణిక్యమ్మ, ఉమాకాంత్ పాటిల్ దిశెట్టి పాటిల్ భాస్కర్ అరుణ మోహన్ రెడ్డి కిషన్ పవర్ పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభ స్థల పరిశీలన





ఈనెల 23న జహీరాబాద్ పట్టణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ ఉన్నందున వివిధ ప్రాంతాల్లో సభ ఏర్పాట్లకు మంత్రి స్థల పరిశీలన చేశారు.

బీఆర్ఎస్ అంటే నమ్మకం.. కాంగ్రెస్ అంటే నాటకం

నవతెలంగాణ - పటాన్ చెరు

ఒక్కసారి అవకాశం ఇవ్వమంటున్న కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు 11 సార్లు అధికారం ఇచ్చారని ప్రజలకు ఏం చేశారో చెప్పాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కాంగ్రెస్‌కు సవాల్ విసిరారు. గురువారం రాత్రి మండలంలోని ఇస్నాపూర్ చౌరస్తాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు వార్డు సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు కాదని ఆరు నెలలకు ఒక ముఖ్యమంత్రి మారుతాడని ఎద్దేవా చేశాడు.కాంగ్రెస్ పార్టీ హయాంలో దోపిడీలు మతకలోహాలు, పేకాట, గుడుంబా, జూదం విచ్చలవిడిగా నడిచేవని కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక అవన్నీ మూతబడి సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. పోరాడితేనే తెలంగాణ వచ్చిందని కాంగ్రెస్ పార్టీ దయతో రాలేదన్నారు. ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకునే సంస్కృతి కాంగ్రెస్ పార్టీదని అది చూడలేకనే గాలి అనిల్ కుమార్ తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరారన్నారు.మినీ ఇండియా గా పేరెందున పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకునే నాయకుడు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు.ఉదయం 6 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ప్రజల కోసం పనిచేసే నాయకుడు మీ ఎమ్మెల్యే అన్నారు. కులం మతం ప్రాంతం తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే ఇక మిగిలేది అంధకారమేనని ఎవరెన్ని కుట్రలు పన్నినా రాష్ట్రంలో హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అని పటాన్చెరు ఎమ్మెల్యేగా ముచ్చటగా మూడోసారి మహిపాల్ రెడ్డి అన్నారు.

నవ తెలంగాణ కోహిర్

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు గ్యారెంటీ లేదని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి. హరీశ్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బి ఆర్ ఎస్ జహీరాబాద్ అభ్యర్థి కొన్నింటి మాణిక్ రావు కు మద్దతుగా గురువారం కోహిర్ లో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు హామీలు ఇచ్చి ప్రజలను మోసగిస్తుందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు వారికి గెలిచే గ్యారెంటీ లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్ , టీఎస్ ఐడీసీ ఛైర్మన్ తన్వీర్, ఎస్ఐ కార్పొరేషన్ ఛైర్మన్ నరోత్తం , టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు, నాయకులు రామకృష్ణారెడ్డి , మాజీ సర్పంచ్ కలీం తదితరులు పాల్గొన్నారు.

సీపీఎంతోనే ప్రజా సమస్యలు పరిష్కారం







- **పటాన్చెరువు సీపీఎం అభ్యర్థి మల్లికార్జున్‌ను గెలిపించండి**
- **సీపీఎం నాయకుల ఇంటింటి ప్రచారం**

నవతెలంగాణ - గుమ్మడిదల

పోరాటాల ఎర్రజెండా పటాన్చెరువు నియోజకవర్గ అభ్యర్థి మల్లికార్జున్‌తోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం అన్నారు. గురువారం సీపీఎం నాయకులు గుమ్మడిదల మండలం బొంతపల్లి వీరభద్ర నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతమైన బొంతపల్లి, వీరభద్రనగర్ తదితర గ్రామాలలో కార్మికవర్గం, కర్షక లోకం, వివిధ రాష్ట్రాల ప్రజలు, పరిశ్రమలలో పని చేస్తున్న ప్రతి ఒక్కరి సమస్యలను సీపీఎం పరిష్కరిస్తుందని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే సీపీఎం అభ్యర్థి జె.మల్లికార్జున్‌ను గెలిపించాలని, సుత్తే కొడవలి సుక్క గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ఎందరో నిరుద్యోగులకు ఉద్యమాల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులుగా ఉపాధి అవకాశాలను కల్పించిన ఘనత కేవలం సీపీఎం పార్టీకే దక్కుతుందన్నారు. ఇంటింటి ప్రచారంలో సీపీఎం నాయకులు జగన్, రవి, హుస్సేన్, సురేందర్ రెడ్డి, నాగరాజు, సిపిఎం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు తెలిసిన వారినే చట్ట సభకు పంపించండి

నవ తెలంగాణ - పటాన్ చెరు

కార్మికుల సమస్యలు తెలిసిన వారినే చట్టసభకు పంపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే రాజయ్య ఓటర్లను కోరారు. సీపీఎం అభ్యర్థి జె.మల్లికార్జున్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం మండలంలోని చిట్కుల్, పాశమైలారంలోని వివిధ పరిశ్రమల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కే రాజయ్య మాట్లాడుతూ సమస్యలపై పోరాడే వారిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేకంగా కార్మికుల సమస్యల మీద పూర్తిగా అవగాహన కలిగిన నాయకులు మల్లికార్జున్ అని అన్నారు. పర్మినెంట్ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, క్యాజువల్ కార్మికుల సమస్యలన్నీ తెలిసిన సీపీఎం అభ్యర్థిని గెలిపించాలన్నారు, మిగతా వాళ్లు ఏనాడూ కార్మికుల సమస్యలపై ప్రశ్నించలేదని, పోరాడలేదని అన్నారు. సీపీఎం అభ్యర్థిని గెలిపిస్తే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, నాగప్రసాద్, మల్లేశం, మహేశ్వర్ రెడ్డి, శంకర్, లకన్, రాములు, లోకేశ్వర్ రెడ్డి, వెంకట్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



కార్మిక నాయకుడిని గెలిపించాలి

నవ తెలంగాణ - అమీన్ పూర్

సీపీఎం సుత్తి కొడవలి చుక్క గుర్తుపై ఓటు వేసి కార్మిక నాయకుడు జె.మల్లికార్జున్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. గురువారం అమీన్‌పూర్ మండలంలోని ఇందిరమ్మ కాలనీ, పటేల్ గూడా, ఐలాపూర్, ఐలాపూర్ తండాలో సీపీఎం నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ భూముల రక్షణ, ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఉద్యోగాల కల్పన, ఉచిత విద్య.. వైద్యం కోసం పోరాడేది ఎర్రజెండానేనని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం పటాన్చెరు నియోజకవర్గం కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మహిపాల్ ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేష్, సిఐటియు నాయకులు, బంగారు రాజు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రారెడ్డి నగర్‌లో సీపీఎం ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ రామచంద్రాపురం

పటాన్‌చెరు సీపీఎం అభ్యర్థి జె.మల్లికార్జున్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డినగర్ కాలనీలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాయిలు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి కరపత్రాలను పంచుతూ పారిశ్రామిక వాడలో ప్రచారం చేశారు. సీపీఎం అభ్యర్థి మల్లికార్జున్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలోఅశోక్ ,బాబురావు, సురేష్, శ్రీధర్ గౌడ్, చంద్రయ్య ,మహేష్, మైపాల్, సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిక



నవతెలంగా-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు పటాన్చెరువు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు సమక్షంలో బీఎస్పీలో చేరినట్లు జిన్నారం మాజీ ఎంపిటిసి పుట్టి భాస్కర్ తెలిపారు. వావిలాల్ పి ఏ సి ఎస్. మాజీ చైర్మెన్ ఎంపి మాణిక్ రావు పుట్టి మహేష్, దోమడుగు మల్లేశ్ ముదిరాజ్, బండి భాస్కర్, దోమడుగు మురళి, మాజీ ఎంపిటిసి పుట్టిభాస్కర్, పుట్టి సురేష్, మెరబిక్షపతి అంబటి క్రిష్ణ, నీలంవెంకటెష్, పుట్టి సాయికుమార్ సుంకరబోయిన మహేష్ పాల్గొన్నారు

జోగిపేటలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ జోగిపేట

అందోల్ జోగిపేట మున్సిపల్ ఆధ్వర్యంలో ఎన్నికల సంగం ఆదేశాల మేరకు ఓటర్ అవగాహన కార్యక్రమంలో బాగంగా గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు, వికలాంగులు పోటీలలో పాల్గొన్నారు. ఇందులో మొదటి బహుమతి సాయి ప్రణవి,రెండవ బహుమతి అంగన్వాడీ టీచర్ హిమ బిందు,మూడవ బహుమతి ఆర్పీ కే. లక్ష్మి లు విజేతలుగా నిలిచారు. వీరికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సి. యచ్.తిరుపతి, ఎంఈఓ కృష్ణ,ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి ప్రియాంక,ఐసీడీఎస్ సూపర్వైజర్ జ్యోతి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ నారాయణ,శానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్, మెప్మా టీఎంసీ బిక్షపతి గౌడ్,మహిళ సమాఖ్య ఆర్పీ లు,అంగన్వాడీ టీచర్లు,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్

అభివృద్ధి వైపే ప్రజలు మొగ్గుచూపుతున్నారని బిఆర్ఎస్ యువనేత మహా రెడ్డి రోషన్ రెడ్డి అన్నారు. సిర్గాపూర్ మండలం లో పెద్ద ముబారక్ పూర్ గ్రామానికి చెందిన బిజెపి కాంగ్రెస్ చెందిన 60 కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరారు. కార్యక్రమంలో బిజెపి గ్రామ అధ్యక్షుడు నర్వ అంజయ్య, గాజులపాడు రాములు, నర్వ నవీన్,కంగ్టిగుండయ్య,కంగ్టి విఠల్, కంగ్టిపండరి,కంగ్టి జ్ఞానేశ్వర్,కంగ్టి వీరన్న, కంగ్టిసుభాష్, నర్వా మారుతి,కంగ్టి బాగయ్య,పండరి, అశోక్, గైని సాయిలు,గాడే సిద్దయ్య చేరిన వారిలో మహిళలు యువకులు పెద్దలు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ రావు పాటిల్, సంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షుడు అరుణ్ రాజ్, డీలర్ రాజు పటేల్,జారమహేందర్ రెడ్డి, మహేందర్ గౌడ్,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు రమేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బాబు,రాజు,సర్పంచ్ బాలయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆసం నర్సింలు, ఉపసర్పంచ్ ఆసం కృష్ణ,పెండేలా శంకర్ తదితరులు ఉన్నారు.

ఆశీర్వాద సభకు తరలి వెళ్లిన నాయకులు



నవ తెలంగాణ - న్యా ల్ కల్

హద్నూర్ గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రజా ఆశీర్వాద సభకు వైద్య ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు విచ్చేసిన సందర్భంగా మండలంలోని డప్పుర్, మెటల్ కుంట, వడ్డి, మిర్జాపూర్ (బి), అత్నూర్ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపాలని కోరారు.

బీజేపీకి గడీల శ్రీకాంత్ గౌడ్ రాజీనామా



నవ తెలంగాణ - పటాన్‌చెరు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. పార్టీ నిర్ణయాలతో కొంతకాలంగా అసంతృప్తితో ఉన్న బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి, పటాన్ చెరు మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్ బీజేపీ పార్టీకి గుడ్ బై చెప్పారు. బీజేపీ పార్టీకి ఆయన రాజీనామా ప్రకటించారు. గురువారం తన రాజీనామా లేఖను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపారు. బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసినా తనకు సరైన గుర్తింపు లభించలేదన్నారు. తాను పార్టీ కోసం పని చేసి అన్ని విధాల నష్టపోయాయని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో నా విషయంలో జరిగిన పరిణామాలు నా అభిమానులు, కార్యకర్తలను తీవ్రంగా కలిచివేశాయని అన్నారు. పార్టీ నాతో వ్యవహరించిన తీరుతో వారి మనోభావాలు దెబ్బతిన్నాయని, చాలా మంది నా వద్దకు వచ్చి ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. బీజేపీ పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి పార్టీలో సరైన గుర్తింపు దక్కడం లేదు. నేను పార్టీ కోసం కష్టపడి పనిచేసి అన్ని విధాలుగా నష్టపోయానని, కార్యకర్తలు, అభిమానుల ఒత్తిడి, వారి మనోభావాలను గౌరవిస్తూ బీజేపీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేస్తున్నానని అన్నారు. ఇన్ని రోజులు నాతో పాటు కలిసి పనిచేసి సహకరించిన ప్రతి ఒక్కరికి గడీల శ్రీకాంత్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

మీ ఓటు విధ్వంసానికా? పునర్నిర్మాణానికా?

నవతెలంగాణ-ములుగు

తెలంగాణను ధ్వంసం చేసింది కాంగ్రెస్ అని, తెలంగాణను పునర్నిర్మిస్తుంది బీఆర్ఎస్ అని గజ్వేల్ నియోజకవర్గ బీఆరెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో కల్లోలాలు, కన్నీళ్లని, బీఆర్ఎస్ పాలనలో ప్రవహిస్తున్న జలప్రవాహాలు, ఇంటింటికి నల్లానీళ్లని వివరించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలను ఓటుబ్యాంకుగా చూసారు తప్ప తెలంగాణను మానవ సంపదగా మార్చలేదని ధ్వజమెత్తారు. తెలంగాణను ధ్వంసం చేసిన కాంగ్రెసుకు తెలంగాణను సుభిక్షం చేస్తున్న బీఆర్ఎస్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికల రణక్షేత్రంలో పునర్నిణధారి కేసీఆరే అజేయుడిగా నిలుస్తారన్నారు. గజ్వేలు నియోజకవర్గ పరిధిలోని ములుగు మండలంలోని పునరావాస గ్రామం బైలంపూరు కాలనీలో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి



సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, ములుగు మండల ఎన్నికల ఇంచార్జ్ డా. పేర్యాల రవీంద్రరావు, డీసీసీబి డైరెక్టర్ పట్టు అంజిరెడ్డి, బీఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షులు జుబేర్ పాషా, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ లు తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో వెలువరించిన కేసీఆర్ ప్రసంగపాఠం 'కాంగ్రెస్ చేసిందేంది' అన్న పుస్తకాన్ని ప్రజలమధ్యలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ ఒకప్పుడు గజ్వేలుకు ఉత్తరం రాస్తే గద్వాలకు పోయేదని చెప్పుకునేవారనీ, ఇప్పుడు అదే గజ్వేల్ తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా వేగవంతమైన అభివృద్ధిని సొంతం చేసుకుందని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. గజ్వేల్ ఇప్పుడు కే.జీ టు పీ.జీ విద్యకు నమూనా విద్యాకేంద్రంగా మారిందన్నారు. గజ్వేల్ కేంద్రంలో రవీంద్రభారతి లాంటి సాహిత్య, సాంస్కృతిక కళాకేంద్రాన్ని నిర్మించుకోవడం జరిగిందన్నారు. గజ్వేల్ ఇప్పుడు రెవిన్యూ డివిజన్ గా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటి గజ్వేల్ అభివృద్ధిని చూసి గత పాలకులతో పోల్చుకుంటే నక్కకి నాకలోకానికి ఉన్నంత తేడా ఉన్నట్లు వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ఆనాటి గజ్వేల్ ను తలచుకుని ఇప్పటి గజ్వేల్ అభివృద్ధిని చూస్తే పునర్నిర్మాణం ఎంత వేగంగా జరుగుతుందో తెలుస్తుందన్నారు.

ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజీని సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ - పటాన్ చెరు

కార్తీక మాసం సందర్భంగా ఈ నెల 19 న తెలంగాణ ఆర్టీసీ పంచారామాలకు బస్సు నడుపుతున్న డిపో మేనేజర్ సుధాకర్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. భేల్ డిపో నుండి సర్వీస్ నెంబర్ 91000 తో నడుపబడు ఈ బస్సు 19/11/23 న మధ్యాహ్నం 03:00 గంటలకు భేల్ డిపో నుండి బయలుదేరి ఎంజీబీఎస్ కు సాయంత్రం ఐదు గంటలకు చేరుకొని అక్కడనుండి పంచారామాల సందర్శనకు బయలుదేరుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ లోని అమరావతి ,భీమవరం ,పాలకొల్లు,ద్రాక్షారామం ,సామర్లకోట లోని ఐదు పంచారామాలను సోమవారం రాత్రి లోపల దర్శించుకొని హైదరాబాద్ కు తిరిగి 22:00 గంటలకు బయలుదేరి 21 వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు భేల్ డిపో చేరుకుంటుందన్నారు. పంచారామాల టూర్ ప్యాకేజీ ని టిఎస్ఆర్టిసి అందిస్తుందని, ఈ ప్యాకేజీ ధర ఒక్కొక్కరికి రూ. 3230 లని భేల్ డిపో నుండి ఎంజీబీఎస్ నుండి 3200 లు గా టీఎస్ ఆర్టీసీ సంస్థ నిర్ణయించినదన్నారు .సెస్ ఛార్జీలు, టోల్ టాక్స్ కలుపుకొని 5 దేవస్థానాల సందర్శన ను టూర్ ప్యాకేజీ గా అందిస్తుందన్నారు. ఈ సదుపాయాన్ని కావాలనుకునేవారు ఈ టూర్ ప్యాకేజీ సంస్థ అధికారిక వెబ్ సైట్ %ంతీఏశీఅశ్రీఱవ.ఱఅ% లో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాలని హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల వాళ్ళు తమ దగ్గరలోని బస్ స్టాండ్ తో పాటు ,సమీప టిఎస్ఆర్టిసి రిజర్వేషన్ కౌంటర్లు లో బుక్ చేసుకోవచ్చు అన్నారు. టూర్ ప్యాకేజీ కి సంబంధించిన పూర్తి సమాచారం కోసం సెల్ నెంబర్ 9959226149,7659029882. నంబర్లలో సంప్రదించాలని కోరారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



నవతెలంగాణ - గుమ్మడిదల

జాతీయ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సుస్థిర పాలన సాధ్యమని పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాటా శ్రీనివాస్ గౌడ్ హస్తం గుర్తుకే ఓటేద్దాం మండల అభివృద్ధికి చేయూతనిద్దామంటూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బొంతపల్లి వీరభద్ర నగర్ తదితర గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ దేశాన్ని పాడిన పెట్టిన కాంగ్రెస్ పార్టీ కేవలం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మ్యానిఫెస్టో లో రూపొందించిన ఆరు సంక్షేమ పథకాలతో పాటు వివిధ రకాల అభివృద్ధి పనులకు మొట్టమొదటి సీఎం సంతకం చేస్తారని ప్రజలకు భరోసా కల్పించారు. తొమ్మిదిన్నర సంవత్సరాలనుండి కల్లబొల్లి మాటలతో కేసిఆర్ కాలయాపన చేసి ప్రజలను మరోసారి మభ్యపెట్టనున్నారని విమర్శించారు. పటాన్చెరు నియోజకవర్గంలో ఎంతో ఆదరణ కలిగిన ఎమ్మెల్యే అభ్యర్థి కాటా శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.

బస్వాపూర్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ పుల్కల్

మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో గురువారం నాడు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ సోదరుడు రాహుల్ కిరణ్ ఇంటింటి ప్రవచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం బి ఆర్ ఎస్ తోనే సాధ్యమని ఆయన అన్నారు ఆచరణలో సాధ్యం కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పా లన్నారు అంతేకాకుండా బిఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక తమపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు ఎవరు వస్తే తమ గ్రామాలు అభివృద్ధి చెందుతాయో ప్రజలకు ఇప్పటికే తెలిసిపోయింది అన్నారు కావున ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆందోల్ బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాచర్ల విజయ్ కుమార్ ఉపాధ్యక్షులు బేగరి విష్ణయ్య ప్రధాన కార్యదర్శి పడమటి రమేష్ పుల్కల్ ఎంపిటిసి శ్రీనివాస్ చారి పుల్కల్ పిఎసిఎస్ డైరెక్టర్ మహేష్ బాబు బస్వాపూర్ గ్రామ సర్పంచ్ బేగరి సంగమ్మ విష్ణయ్య ఆయా గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

డయాలసిస్ పేషెంట్లకు చేయూత



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ పట్టణానికి చెందిన మామిడి ఆంజనేయులు ఇటీవల మరణించారు. గురువారం వారి జ్ఞాపకార్థం వారి కుమారులు మామిడి కృష్ణ, మామిడి కిషోర్ అధ్వర్యంలో గురువారం ప్రభుత్వ దవాఖానలో దాదాపు రూ.20 వేల బ్లడ్ ఇంజెక్షన్లు డయాలసిస్ పేషెంట్లకు అందజేశారు. ఈ సందర్భంగా మామిడి కృష్ణ మాట్లాడుతూ మా నాన్న మామిడి ఆంజనేయులు జ్ఞాపకార్థం డయాలసిస్ పేషెంట్లకు చిరు సహాయం చేశామన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ఆహారపు అలవాట్లు మార్చుకోవాలన్నారు. మాంసాహారం కాకుండా ప్రతి ఒక్కరూ శాకాహారం తీసుకోవాలన్నారు. మద్యపానం, ధూమపానం వల్ల ప్రజలకు కీడు సంభవిస్తుందని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం



నవతెలంగాణ-దౌల్తాబాద్

ాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని దౌల్తాబాద్ ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, షీ టీమ్స్ ఏఎస్సై రాములు అన్నారు. షీటీమ్స్‌పై గురువారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్ ఎస్సై చైతన్య కుమార్,షీ టీమ్స్ ఏఎస్సై రాములు మాట్లాడుతూ పాఠశాలలో కానీ, బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బంది కరంగా మాట్లాడిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలన్నారు. బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలన్నారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనపై దృష్టి సారించాలన్నారు. క్రమశిక్షణతో ఉండేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ యజ్ఞశ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

మూగజీవులకు వ్యాక్సిన్



నవతెలంగాణ-దౌల్తాబాద్

పశువుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అప్పాయిపల్లి ఉప సర్పంచ్ కేశబోయిన ప్రభాకర్ సూచించారు. గురువారం గ్రామంలోని మేకలు, గొర్రెలకు పీపీఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు సీజనల్‌గా వచ్చే వ్యాధులపై గొర్ల కాపరులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వేటర్నరీ అసిస్టెంట్ ఎండీ. షకీల్, ఓఎస్ అబ్బు తదితరులున్నారు.

తండ్రి విజయం కోసం తనయుని పల్లెబాట

నియోజకవర్గ అభివృద్ధి సతీష్ కుమార్‌తోనే సాధ్యం
ఎమ్మెల్యే తనయుడు వొడితెల ఇంద్రనీల్

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని పరివేద, నకిరెకొమ్ముల, శ్రీరాములపల్లి, తీగలకుంటపల్లి ఆమ్లెట్ సోమారంపల్లి, గొట్లమిట్ట, నారాయణపూర్, వరికోలు, రాంచంద్రాపూర్, ఎర్రకుంటపల్లి, వింజపల్లి, చంచల్‌చెర్వుపల్లి, కాచాపూర్, మైసంపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే తనయుడు వొడితెల ఇంద్రనీల్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదిన జరిగే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి సతీష్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రతి గడప గడపకు అందించామన్నారు. నియోజకవర్గంలో సాగునీరు, త్రాగునీరు, విద్యా, వైద్య, మౌలిక సదుపాయాల రంగాలలో వేలకోట్లతో అభివృద్ధి చేశారని, ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి తమ ఓటును కారు గుర్తుకు వేయాలన్నారు. వింజపల్లి గ్రామం



నుంచి 150 మంది యువకులు ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండువా పార్టీలోకి ఆహ్వానించారు.

ఇంటింటి ప్రచారం చేపట్టిన బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని నిజాంపేట బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మావురం రాజు అన్నారు. మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా గ్రామ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ ముస్తఫా, అభి, రవీందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య వాగ్వాదం



నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన బిఆర్ఎస్ నాయకులకు చేదు అనుభవం ఎదురయ్యింది. అభివృద్ధి పనులపై కాకుండా ఎమ్మెల్యే రఘునందన్ రావుపై విమర్శలు చేయడంతో బీజేపీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని కాసులబాద్ గ్రామంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మధ్య తోపులాట చోటు చేసుకుంది. ప్రచారానికి వచ్చిన మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ అభివృద్ధి పనులు జరగకపోవడానికి ఎమ్మెల్యే రఘునందన్ రావు కారణమంటూ విమర్శలు చేయడంతో బీజేపీ నాయకులు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఏం చేశాడంటూ ప్రశ్నించారు. దీంతో ఇరువురి పార్టీ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు వెంటనే జోక్యం చేసుకొని ఇరువర్గాలను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. ఇరు పార్టీల నాయకులు ఒకరినొకరు తోసుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.

వికలాంగుల ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సరాఫ్ సతీష్‌చారి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గజ్వేల్ నియోజక వర్గ వికలాంగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం శుక్రవారం గజ్వేల్‌లోని ప్రజ్ఞాగార్డెన్‌లో జరుగుతుందని మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సరాఫ్‌సతీష్ చారి పేర్కొన్నారు. వికలాంగుల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి హరీష్‌రావ్ హాజరవుతున్నట్టు ఆయన తెలిపారు. మున్సిపల్ పరిధిలోని నాయకులు, వికలాంగులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు.

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-నంగునూరు

కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలతో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని సిద్దిపేట కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. గురువారం నంగునూరు మండల పరిధిలోని నర్మెట, అప్పలాయ చెరువు మైసంపల్లి గ్రామాల్లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ రెండు దఫాలుగా అధికారాన్ని చేపట్టి ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారన్నారు. రుణమాఫీ చేయకుండా రైతులు ఆందోళనకు గురి అవుతున్నారన్నారు. దళిత, బీసీ బంధు పథకాన్ని తెచ్చి చాలా కుటుంబాల్లో చిచ్చు పెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తప్పట శంకర్, ఎనగందుల యాదగిరి, నితిన్, ఆచ్చిన సత్తయ్య, మస్యాల యాదగిరి, చెలికాని యాదగిరి యాదవ్, అనరాజు నాగరాజు, రాగుల క్రిష్ణ, జంగిటి శ్రీనివాస్, బాగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

రక్త దానంతో ప్రాణాలను కాపాడుదాం

నవతెలంగాణ-రాయపోల్

రక్తదానం మహాదానము, అన్ని దానాలలోకెల్లా రక్త దానం చాల గొప్పది ప్రాణాలు కోల్పోయే స్థితి నుంచి ఎంతోమంది ప్రాణాలను రక్షించవచ్చు. ఈ మాటలకు ఆదర్శంగా నిలిచారు బీజేపి ఎస్సీ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి రామచంద్రం. నిమ్స్ హైదరాబాద్ ఆస్పత్రిలో బీ పాజిటివ్ రక్తం అత్యవసరం ఉందని ఫోన్ ద్వారా వచ్చిన సమాచారానికి స్పందించి వెంటనే ఆస్పత్రికి వెళ్లి రాంచంద్రం రక్తం దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతంలోనైనా కులమత బేధాలు లేకుండా ఎవరికైనా సరే అత్యవసర సమయంలో రక్తం అవసరం అనే సమాచారం తెలిస్తే రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన శాంతి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగ శస్త్ర చికిత్స నిమిత్తం బీ పాజిటివ్ రక్తం అవసరం ఉందని తెలియగానే వెంటనే



ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేశానన్నారు. రక్తదానం చేస్తే అనారోగ్యానికి గురవుతారని చాలామంది అపోహ పడుతూ రక్తదానం చేయడానికి ముందుకు రాలేకపోతున్నారన్నారు. వాస్తవానికి రక్తం దానం చేయడం వలన శరీరంలో ఉండే పాత రక్త కణాలు తొలగిపోయి కొత్త రక్తకణాలు ఉత్పత్తి అయ్యి ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉంటామన్నారు. రక్తాన్ని స్వీకరించిన వారు కోలుకొని వారి ముఖములో వ్యక్తం చేసే సంతోషం గొప్ప వరంలాంటిదన్నారు

ఈటెల వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్ వాహనాలను గజ్వేల్ మండలంలో బేగంపేట చెక్ పోస్ట్ వద్ద తనిఖీ చేశారు. గురువారం వర్గల్ మండలం ప్రచారంలో భాగంగా ఆయన గజ్వేల్ నుంచి నాచారం బయలుదేరారు. అసెంబ్లీ ఎన్నికల భద్రత యంత్రాగం ఆయన వాహనాలను బేగంపేట ఎస్సై అరుణ్ ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ వద్ద నిలిపివేశారు. అనంతరం సుమారు 6 కార్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అందులో ప్రచారానికి సంబంధించిన కండువాలు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. ఎలాంటి ఇతర సామాగ్రి లేకపోవడంతో తనిఖీ అనంతరం వాహనాలను వదిలేశారు. అక్కడి నుంచి పది నిమిషాల వ్యవధిలో వర్గల్



మండలం నాచారంలో ప్రచారానికి ఆయన తరలి వెళ్లారు. ఆయన వెంట గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, కప్పెర ప్రసాద్ రావు, నందన్ గౌడ్, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-మద్దూరు

బీఆర్ఎస్ నుంచికాంగ్రెస్‌లో దూళ్మిట్ట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు జడ్పీటిసి గిరి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో బీఆర్ఎస్‌కి చెందిన కూటిగల్ గ్రామానికి చెందిన ఆరే సాయిలు, కత్తే రోజు నర్సింహా చారి, తొర్నాల గ్రామానికి చెందిన పేరం రామన్న కనకయ్య, బెక్కల్ గ్రామానికి చెందిన చొప్పరి మల్లేశం, మేడిచెల్మి రవిలతోపాటు 50 మంది



కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు కమలాకర్ యాదవ్, బెక్కల్ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, కొండాపూర్ ఎంపీటీసీ ఇస్తావత్ నంకు, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేక మల్లేశం పాల్గొన్నారు.

మహమ్మద్ నగర్ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-కౌడిపల్లి

మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గ్రామంలో ఉపసర్పంచ్ ఫారుక్ అలీతో పాటు 150 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహమ్మద్ నగర్ పిఏసిఎస్ డైరెక్టర్ బొగ్గారి రాములు హ్యూమన్ రైట్స్ జిల్లా చీఫ్ సెక్రటరీ నజీర్ కన్నారం గ్రామానికి చెందిన సత్య గౌడ్ కృష్ణ కోడూరి రాములు తలారి రాజు సాయిలు శ్రీనివాస్ గౌడ్ సురేష్ బెస్త రాములు పానుగంటి యాదయ్య వడ్డి శ్రీశైలం వడ్డి సాయి కోడూరి శ్రీకాంత్ బెస్త్ గణేష్ నరేష్ యువకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ ఫలితాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ ఇతర పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రావు ఉపాధ్యక్షులు రఘు మమ్మద్ నగర్ కన్నారం కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తలు బాలా గౌడ్ దుర్గయ్య బెస్త బిక్షపతి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా భాను గౌడ్

నవతెలంగాణ-పెద్దశంకరంపేట



యూత్ కాంగ్రెస్ పెద్దశంకరంపేట పట్టణ అధ్యక్షుడిగా భానుగౌడ్‌ను నియమిస్తున్నట్లు నారాయణఖేడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్నె శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాయిని మధుసూదన్‌లు తెలిపారు. ఈ సందర్భంగా భాను గౌడ్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా నియమించినందుకు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్లోళ్ల సంజీవరెడ్డి, జిల్లా ప్రజాశిక సంఘం మాజీ సభ్యులు నగేష్ షెట్కార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సాగర్ షెట్కార్, కాంగ్రెస్ పేట పట్టణ అధ్యక్షుడు గంగారెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

బీఆర్ఎస్‌తోనే నిరుపేదల సంక్షేమం

రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

బీఆర్ఎస్ పార్టీతోనే నిరుపేదలు సంక్షేమం సాధ్యమని, ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పార్టీకి ఓట్లేసి గెలిపించాలని రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని రంగాయిపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌ను లక్ష మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ నాగభూషణం, వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, నాయకులు శివ్వగోని పెంటాగౌడ్, ఉపసర్పంచ్‌లు నవీన్, మన్నె ధర్మేందర్, శ్రీహరిగౌడ్, నాయకులు నరేష్‌రెడ్డి, మహేందర్‌గౌడ్, వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.